నేటి దినపత్రిక
# సూర్య
www.surya

అనంతపురము
శ్రీ సత్యసాయి

ఆదివారం,15 ఫిబ్రవరి 2026
పేజీలు 16








## లేపాక్షిలో ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

### నేడు కళ్యాణోత్సవం...

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** శివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి మొదటి రోజు మహాగణపతి సుదర్శన హోమం తో కార్యక్రమం ప్రారంభమైంది, సాయంత్రం వరకు జరిగిన మీ మామ కార్యక్రమం అనంతరం దేవతామూర్తులకు గ్రామసో్స కార్యక్రమం నిర్వహించారు, రాత్రి 7:30 గంటలకు ధ్వజారోహణం, అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు , ఈకార్యక్రమాన్న తిలకించడానికి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అదేవిధంగా లేపాక్షి ఆలయం వద్ద అన్న ప్రసాద సందర్భంగా కూడా నిర్వహించారు, ఆలయంలోని దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేకంగా పూల తో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం





02















## " రూ.2,372 కోట్లతో బళ్ళారి-హోస్పేట 3వ, 4వ రైల్వే లైన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..."




గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తూర్పు-నైరుతీలను కలిపే కొలకత్తా-గోవా ప్రధాన రైలుమార్గంలో బళ్ళారి-హోస్పేట సెక్షన్ లో 3వ,4వ రైలుమార్గాన్ని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు రైల్వేబోర్డు వర్గాల సమాచారం. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించబడిన హంపి, తుంగభద్ర డ్యాం, చారిత్రాత్మక బళ్ళారి ఫోర్ట్ లు గల ఈమార్గంలో భవిష్యత్తులో బళ్ళారి-హోస్పేట మధ్య పెరుగనున్న రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం రూ.2,372 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 3వ,4వ రైల్వే లైన్ లను నిర్మించాలని నిర్ణయించింది. 65 కిలోమీటర్ల నిడివిగల ఈరైల్వే ప్రాజెక్టులో 34 మేజర్ బ్రిడ్జిలు,మరో 220 మైనర్ బ్రిడ్జిలు,11 ఆర్ ఓ బి లు, 14 ఆర్ యు బి లను నిర్మించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.
లేపాక్షిలో ప్రారంభమైన

## లేపాక్షిలో ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

కల్పించారు, నేడు ఉదయం 8 గంటలకు దేవత మూర్తులకు అభిషేకములు, 10 గంటలకు దీపోత్సవం, జ్యోతుల కార్యక్రమం, రుద్ర హోమం, 11 గంటలకు వృషభ వాహనోత్సవము, మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు కళ్యాణోత్సవం, సాయంత్రం ఐదు గంటలకు యామ పూజలు, రాత్రి 7 గంటల నుండి బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన స్టేజ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చైర్మన్ రమానందన్ తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయానికి నీటి వసతి ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని

### భక్తులు అడిగిన వెంటనే స్వంత నిధులు...

### రూ.6లక్షలతో పైప్ లైన్, ట్యాంక్, సింటెక్ ఏర్పాటు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం అండేపల్లి గ్రామ సమీపంలో కొండపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి గ్రామానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విచ్చేసిన సందర్భంగా నీటి వసతి కల్పించేందుకు పైప్ లైన్, ట్యాంక్ ఏర్పాటు చెయించాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన స్వంత నిధులు 6లక్షల రూపాయలు వెచ్చించి కొండ దిగువ భాగం నుంచి కిలోమీటరు పైప్ లైన్ వేయించి కొండపైన ఆలయం సమీపంలో సింటెక్ ట్యాంకు, నీటి తొట్టి కట్టించి నీటి వసతి కల్పించారు. దీంతో గ్రామస్థులు, భక్తులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

## మారెమ్మ దేవాలయంను సందర్శించిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు

### - అమ్మవారికి ప్రత్యేక పూజలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆదర్శనగర్ లో ఉన్న మారెమ్మ దేవాలయంలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మారెమ్మ దేవాలయం వద్దకు చేరుకున్న జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ కు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు పూర్ణకుంభంతో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు మారెమ్మ టెంపుల్ ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్, తహసీల్దార్లు మోహన్ కుమార్, శేషారెడ్డి, మారెమ్మ దేవాలయం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కమల మల్లేశ్వరి స్వామి సన్నిధిలో పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన కమల మల్లేశ్వరి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమై మహా శివరాత్రి సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కమల మల్లేశ్వర స్వామి సన్నిధిలో ఆది దంపతులు అయిన పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, ప్రముఖులు రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## జేఎన్టీయూఏ ఆచార్యునికి ఐఎంఎస్ అవార్డు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ విభాగం ఆచార్యులు, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ గా పనిచేస్తున్న ఆచార్య ఎస్ వి సత్యనారాయణ ఐ ఎం ఎస్ అవార్డును ఐఐటి ముంబైలో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్లో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్ వి సత్యనారాయణ ను ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య, ఓ ఎస్ డి ఆచార్య దేవన్న, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి, యూనివర్సిటీ డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపల్ బోధన, బోధ నేతల సిబ్బంది సత్యనారాయణ కు అభినందనలు తెలిపారు.

## కళ్యాణదుర్గం వైకాపా కేడర్‌కు తలారి రంగయ్య అభినందనలు



**డిజిటలైజేషన్‌లో స్టేట్ థర్డ్!**

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-** వైకాపా గ్రామ కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియలో కళ్యాణదుర్గం నియోజకవర్గం తన మార్కును చాటుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబరిచి, మూడవ స్థానాన్ని కైవసం చేసుకోవడంపై మాజీ ఎంపీ తలారి రంగయ్య హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయం కార్యకర్తల క్రమశిక్షణకు, నాయకుల సమన్వయానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమించిన డిజిటల్ మేనేజర్లను, మండల కన్వీనర్లు, సూర్యనారాయణ గోళ్ల, చంద్రశేఖర్ రెడ్డి, సుధీర్, ఎమ్మెస్ రాయుడు, హనుమంతరాయుడు, పార్టీ ముఖ్య నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ధోన రామేశ్వర స్వామి కొండపై మహాశివరాత్రి ఏర్పాట్లు




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ ధోన రామేశ్వర స్వామి కొండపై మహా శివరాత్రి ఏర్పాట్లు గ్రామ ప్రజలు భారీ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలు మహాశివరాత్రి సందర్భంగా పరమశివునికి అభిషేకాలు మరియు రుద్రాభిషేకం,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.మండల ప్రజలు,స్వామివారి భక్తాదులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని తెలియజేశారు.

## ఘనంగా గిరిజా శంకరుల కల్యాణోత్సవం



**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:-** ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని కొడికొండ లో వెలసిన పంచనందీశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం గిరిజాశంకరుల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ మేరకు ఆలయ అర్చకులు శంకరదీక్షితులు,బాల సుబ్రహ్మణ్యం లు గిరిజా శంకరుల ఉత్సవ మూర్తులను మంటపంలో కొలువుదీర్చి కల్యాణాన్ని జరిపించారు. ఈ సంధర్భంగా ఉదయం నుండే ఆలయంలో అభిషేకార్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వైఎస్సార్సీపీ నేత రాజారెడ్డి ఆద్వర్యంలో ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేడు మహాశివరాత్రి సందర్భంగా గో సేవ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రతి ఆదివారం ఉదయం నిత్యం గోసేవ కార్యక్రమం దాతల సహాయ సహకారాలు, శ్రీవారి సేవకులచే నిర్వహించబడుతుంది. కావున 10 గంటల నుండి 10:30 గంటలకు రేపు కార్యక్రమం యధావిధిగా జరుగును అందరూ పాల్గొని ఆ శ్రీవారి ఆశీస్సులు గోమాత ఆశీస్సులు పొందాలని శ్రీవారి సేవకులు కోరారు.

### పంచాయతీ అభివృద్ధి అధికారులపై

## పని వత్తిడి తగ్గించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పన్నుల వసూలు, సర్వేల భారంతో.. పంచాయతీ అభివృద్ధి అధికారులు రోజురోజుకు పని భారంతో మానసిక వేదనకు గురవుతున్నారని, ఒత్తిడిని తగ్గించాలని పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు పైన పని వత్తిడి, పన్నులు వసులు టార్గెట్, సర్వే ల వత్తిడి తదితర విషయాలపై చర్చించారు. ఏ ప్రభుత్వ శాఖలో లేని పని వత్తిడి, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో ఒక్కటే పై అధికారులు వత్తిడి చేస్తున్నారని పలువురు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పని ఒత్తిడి తగ్గించకపోతే.. తదుపరి కార్యాచరణ ప్రకటించి ప్రభుత్వానికి సహాయ నిరాకరణ దిశగా ముందుకు సాగుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారులు అరుణ్,రాఘవ, రవి, సర్దార్ వలి, రామాంజినేయులు, పవన్, చరణ్, గోవిందా రెడ్డి, వెంకట్ రెడ్డి, అభిదుల, కుళ్లాయి, గోపాల్ రెడ్డి, దివాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో
# శివరాత్రి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో వెలసిన శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సరం ఉత్తరాయణం, మాఘమాసం, బహుళపక్షం, త్రయోదశి బుధవారం శ్రీ రామేశ్వర స్వామి వారికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకములు మరియు కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శివని కృపకు పాత్ర కాగలరు అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మరకత లింగ దర్శనం పుణ్యప్రదం సర్వపాప హరణం.

**"ఆలయ విశిష్టత"** : బెలుగుప్పలోని శ్రీ రామలింగేశ్వర లింగం నవరత్నములలో ఒకటైన మరకతమతో నిర్మించబడినది. ఇంత పెద్ద పరిమాణంలో ప్రతిష్టింపబడిన మహిమాన్విత మరకత లింగం దక్షిణ భారతదేశంలోనే అపురూపం. ఈ రామేశ్వర లింగం 11వ శతాబ్దంలో (దాదాపు 1000 సంవత్సరాలు (క్రితం) కులోత్తుంగ చోళుని కాలమున తపోశక్తి సంపన్నులైన మునుల శక్తి పాతములచే ప్రతిష్టింపబడినది. ఈ దివ్య లింగం అనన్య సామాన్యమైన, మహాశక్తి సమనితమై, భక్తుల కోర్కెలను ఈడేరుస్తూ తేజోమయమై విరజిల్లుచున్నది.

**"దర్శన ఫలితం"** : పవిత్ర మరకత లింగం నుండి వెడలిన శక్తి పుంజములు సోకిన యెడల అనేక శరీరక, మానసిక రోగములు నయమగునని, సంతాన ప్రాప్తి, సకల అభీష్ట సిద్ధి కలుగునని, స్వామిని సేవించువారు భక్తి, జ్ఞాన వైరాగ్యములతో ఆత్మజ్ఞానం పొంది మోక్ష ప్రాప్తికి అర్హులగుదరని ప్రతీతి. 15వ తేదీ ఆదివారం జరుగు పూజా కార్యక్రమములు ఉదయం 5:30 నుండి పుణ్యహవాచనాది కార్యక్రమాలు 8 గంటల నుండి 9.30 గంటల వరకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, నైవేద్యం మహా మంగళహారతి. 10:54 నిమిషాల నుంచి 11:15 నిమిషాలకు శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం మరియు ప్రసాద వితరణ. సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతులను పుర వీధుల గుండా ఊరేగింపు, రాత్రి 10 గంటలకు లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం జరుగును. తదనంతరం తెల్లవారుజాము వరకు సకల దేవాలయ భజన బృందాలచే శివనామ సంకీర్తనతో భజన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు కార్య నిర్వహణ అధికారి బి బాబు మరియు వంశ పారంపర్య అర్చకులు, భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని నిర్వహించెదరు.

## దాడితోట గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో మామిడి తోటకు నిప్పు



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలో దాడితోట గ్రామానికి చెందిన రైతు రామచంద్ర రెడ్డికి చెందిన మామిడి తోటలో అకస్మాత్తుగా జరిగిన కరెంట్ షాక్ ప్రమాదం వల్ల మంటలు చెలరేగి తీవ్ర నష్టం వాటిల్లింది. సుమారు 2 ఎకరాల పొలంలో పెంచుతున్న మామిడి తోటలో 220 మామిడి మొక్కలు ఉండగా, విద్యుత్ లైన్‌లో వచ్చిన లోపం కారణంగా చెట్లకు కరెంట్ షాక్ తగిలినట్లు సమాచారం. స్థానికుల ప్రకారం, విద్యుత్ వైర్లలో స్పార్క్‌లు రావడంతో తోటలో మంటలు అంటుకుని పూతలు, కాయలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో చెట్లపై ఉన్న పూతలు, కాయలు పూర్తిగా దగ్ధమవడంతో రైతుకు భారీ ఆర్థిక నష్టం జరిగినట్లు అంచనా. ఇటీవలే మంచి దిగుబడి వస్తుందని ఆశలు పెట్టుకున్న రైతు రామచంద్ర రెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యారు

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మద్యం దుకాణంకు టెండర్ ఆహ్వానం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- పట్టణం లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గెజిట్ నెంబర్ 127 మద్యం షాపునకు కొత్తగా రీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది అని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ప్రకటన చేసింది. ఈనెల 21 వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. 23 వ తేదీ అశవాహులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈనెల 21 న సాయంత్రం 5.00 గంటల లోపల దరఖాస్తులు సమర్పించాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ తెలిపారు.

## కాటి కోటేశ్వర శివరాత్రి మహోత్సవ వేడుకలకు
# పటిష్ట భద్రతా ఏర్పాట్లు...

### కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలోని చిల్లవారిపల్లి కాటి కోటేశ్వర దేవాలయంలో ఆదివారం నుండి ప్రారంభమయ్యే శివరాత్రి మహోత్సవ వేడుకలు సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ , కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ తో కలిసి బందోబస్తుని సమీక్షించారు. దేవాలయ వెలుపల, ప్రాంగణ ప్రాంతాలలో వేడుకల ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ శివరాత్రి వేడుకలు దేవాలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి నిర్వహణ, భోజనశాల, బ్యారికేడింగ్, పార్కింగ్, తదితర ఏర్పాట్లను సమీక్షించి తగు సూచనలు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలతో దేవాలయం పరిసరాలలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్ల , నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. అలాగే అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుని అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాలయంలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. భక్తుల పట్ల సిబ్బంది గౌరవంగా మెలగాలని సూచించారు. చిల్లవారి పల్లి గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎస్పీ అందరూ ఈ శివరాత్రి వేడుకలు కలిసికట్టుగా ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా సమస్యలు సృష్టించాలని చూసిన గొడవలు పడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమ పరిశీలనలో, జిల్లా ఎస్పీ గారితో పాటు, ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్, సిఐ సునీత, ఎస్ఐ కృష్ణ వేణి పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు




యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని రాయల్ చెరువు గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమైనాయి. ఇందులో భాగంగా గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు శ్రీ అక్కమ్మ మహాదేవతల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక అయ్యప్ప స్వామి గుడి ఆలయం వద్ద ఉన్నపెద్దమ్మ తల్లి గుడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక వాహనాలలో కడప జిల్లా లోని పొలతల కొండకు తరలి వెళ్లారు మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని పొలతల కొండలో శ్రీ అక్కమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకోవడం జరుగుతాది అన్నారు. ఇందులో భాగంగా రాయల చెరువు గ్రామములో ఉన్న రంగరాజు, కుంట రామాంజనేయులు, రంగరాజు, కుంట బ్రదర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆందోళన నుంచి ఆనందంలో రైతులు

పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ శాఖమంత్రి సవితమ్మ చొరవతో పరిగి చెరువులోకి నీటిని శనివారం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు కలిసి గంగ పూజ చేశారు ఈ చర్య స్థానిక రైతుల ఆయకట్టుకు, భూగర్భ జలాల పెంపుదలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సవిత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు అని తెలిపారు.

## అంత్యక్రియల్లో వాగ్వాదం..
# కత్తితో దాడి

### ఐదుగురు అరెస్ట్, పద్నాలుగు రోజుల రిమాండ్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలోని ఐదవ రోడ్డులో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర దాడిగా మారింది. ఈ ఘటనలో కత్తులతో దాడి చేసిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు పద్నాలుగు రోజుల జుడీషియల్ రిమాండ్ విధించి జిల్లా జైలుకు తరలించారు. పన్నెండో తేదీన బుడగ జంగము కుల పెద్ద గిడ్డా నరసింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. మరుసటి రోజు ఆరవ రోడ్డులోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించగా, అక్కడ దండే కాలప్ప కుటుంబ సభ్యులు మరియు గుగ్గుల్ల కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పట్లో పరిస్థితి అదుపులోకి వచ్చినప్పటికీ, అదే రోజు సాయంత్రం మళ్లీ ఉద్రిక్తత తలెత్తింది. సాయంత్రం దండే కాలప్ప తన అల్లుడు ఇంటి వద్ద ఉండగా, గుగ్గల్ల సూరి అతనితో గొడవకు దిగాడు. కొద్దిసేపటికే సూరి కుటుంబ సభ్యులు, బంధువులు అక్కడికి చేరుకుని కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో దండే కాలప్పకు తీవ్ర గాయాలు కాగా, అతని కుమారుడు పవన్‌తో పాటు లాస్య, చిరంజీవి, నరసింహ, వంశీ, ప్రసాద్‌లకు కూడా గాయాలయ్యాయి. వారిని విడదీయడానికి ప్రయత్నించిన కాలప్ప భార్య వెంకటమ్మ, వాకాడే జ్యోతిపై కూడా నిందితులు దాడి చేయడంతో వారికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, పద్నాలుగో తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో ఇది పాత వైరం కారణంగా జరిగిన దాడిగా పోలీసులు నిర్ధారించారు. దండే కాలప్ప కుమార్తెకు తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం కాగా, గత ఆరు నెలలుగా కుటుంబ కలహాల కారణంగా ఆమె తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ అంశంపై గతంలో పంచాయితీలు జరిగినప్పటికీ, ఇరువర్గాల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో కూడా ఇరువర్గాలపై కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో గుగ్గల్ల సూరి, గుగ్గల్ల అంజినేయులు, గుగ్గల్ల సాయి కుమార్, గుగ్గల్ల పెద్దయ్య, నాయకల్ విష్ణును పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను న్యాయస్థానంలో హాజరు పరచగా, పద్నాలుగు రోజుల జుడీషియల్ రిమాండ్ విధించి జిల్లా జైలుకు తరలించారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము. అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ప్రాముఖ్యతను సమాజానికి చాటి చెప్పిన వ్యక్తి సంజీవయ్య..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - విద్య యొక్క ప్రాముఖ్యతను సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన మహనీయుడు, నీతి నిజాయితీ నిబద్ధత నిరాడంబరతకు ప్రత్యేకత నిలిచిన మహోన్నత వ్యక్తి అన్నారు. వృద్ధాప్య పింఛన్ల పథకానికి రూపకల్పన చేయడం, పేదల సంక్షేమం కోసం ఆరు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. వివక్షతను ఎదుర్కొన్న కాలంలో విద్యతో ఉన్నత స్థాయికి చేరుకొని విద్య యొక్క ప్రాముఖ్యతను సమాజానికి చాటి చెప్పాడన్నారు. సంజీవయ్య ఆశయాలను ఆచరణలో పెట్టి, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సభ్యులు రామాంజనమ్మ తో పాటు పలు సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయం కార్యనిర్వాహణాధికారి సి ఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు ధీర్చారు. తదుపరి శ్రీదేవి, భూదేవి, సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి స్వామివారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం సతీ, సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబైన శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అనంతపురం శారదా నగర్ లో ఉన్న శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం వేడుకలకు ముస్తాబయింది. అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. విద్యుత్ దీపాలతో ఆలయం కాంతులీనుతోంది. 108 మంది దంపతులతో శత రుద్ర యాగం నిర్వహించేందుకు హోమ గుండాలను సిద్ధం చేశారు.





# బంజారాల పుణ్యభూమి సేవాగఘడ్

### సేవాలాల్ జయంత్యుత్సావాలు టిడిపి పెద్దపీట,...

### జయంతోత్సవాలకు రూ 50 లక్షలు నిధులు మంజూరు..

**గుత్తి మేజర్ న్యూస్:** దేశంలోనే బంజారాల పుణ్యక్షేత్రంగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జన్మించిన ప్రదేశం సేవాఘడ్ గా విరాజిల్లుతోందని వక్తలు పేర్కొన్నారు.. శనివారం రాత్రి సేవాఘడ్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను పీఠాధిపతి చెతన్ గురూజీ ట్రస్టు అధ్యక్షుడు జగన్నాధ్ రావు రవీంద్ర నాయక్ కేశవ్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి టెంకాయి కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మం సమాజాభివృద్ధి గో సంరక్షణకు పాటు పడ్డారన్నారు. బంజారాల హక్కుల కోసం జిల్(నీరు) జమిన్( భూమి )జంగల్(అడవి)అనే నినాదంతో పోరాడరన్నారు. అంతిటి మహనీయుడైన సేవాలాల్ ఆలయం దిన దినాభివృద్ధి చెందుతోందన్నారు అనంతరం గురూజీ మాట్లాడుతూ బంజారాలు చేశాడు వ్యసనాలను వీడి దైవారాధన సెవా కార్యక్రమాలు చేస్తు సన్మార్గం వైపు పయనించాలని సూచించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చెతన్య గురూజీ.అధ్యక్షుడు జగన్నాధ్ రావు



ప్రత్యేక అలంకరణలో సెవాలాల్..

### జయంతోత్సవాలకు రూ 50 లక్షలు మంజూరు....

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సెవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలు తెలుగుదేశం పార్టీ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 50 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నాట్లు ట్రస్టు అధ్యక్షుడు జగన్నాధ్ రావు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల ఒక సంవత్సరం కూడా నిధులు మంజూరు చేయలేదు కాగా టిడిపి అధికారంలో చేపట్టిన నుంచి గత సంవత్సరం తో పాటు ఈ సంవత్సరం కూడా నిధులు మంజూరు చేశారన్నారు. సెవాలాల్ మాల దారులు ఇరుముడి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు రాష్ట్రం నుండి కాక తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌళిక సదుపాయాల తో పాటు ఉచిత వైద్య శిబిరం. ఎర్పాటు చేశారు. ఆర్డిఓ శ్రీనివాసులు. డియస్పీ శ్రీనివాసులు. సిఐ రామారావు. ఫైర్ ఆఫీసర్ అశ్వర్థమయ్య. తహశీల్దార్ పుణ్యవతి ఎంపిడిఓ ప్రభాకర్. ఎస్ ఐ సురేష్ తో పాటు ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..



సెవాలాల్ మాల దారులు



మాట్లాడుతూన్న ట్రస్టు అధ్యక్షుడు జగన్నాధ్ రావు

## మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** జనసేన నాయకులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ కుసుమ పూడి విజయ్ కుమార్ శనివారం పుట్టపర్తి నియోజకవర్గం లో పర్యటించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ స్వగ్రామమైన బుక్కపట్నంలో ని తన కార్యాలయానికి ఆహ్వానించి మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మలను ఘనంగా సన్మానించారు. కరవు జిల్లా ఆయిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాలల అభివృద్ధికి విశేష సహకారం అందించాలని పత్తి చంద్రశేఖర్ కోరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో..

## విద్యార్థులు, యువత ఉన్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప**

**కలెక్టరేట్‌లో ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు**





**అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యను పూర్తిగా తీసుకొని... విద్యార్థులు, యువత ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, రాష్ట్ర వెంకటప్ప సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 105వ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పద్మశాల వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ పి.లక్ష్మీ నరసింహులు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఎ.బాలకొండయ్య హాజరయ్యారు. తొలుత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్టానికి రెండవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి అన్నారు. పేదరికంలో పుట్టిన ఆయన 1920 కాలంలో కుల వివక్ష ఎక్కువగా ఉండేదని, ఆనాడే ఆయన పడిన కష్టాలను మాటల్లో చెప్పుకోలేమనీ, ఆయన వాటన్నిటిని అధిగమించి ఎన్నో పదవులు చేపట్టిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య అని కొనియాడారు. విద్యార్థులకు చదువు ఎంతో అవసరం.. కష్టపడి చదవాలి ఉన్నత స్థాయికి



ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి మహోత్సవం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. ఒక పేద కుటుంబ నుండి వచ్చిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని, ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదుర్కొని ఎన్నో గొప్ప పదవులు అలంకరించారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రభుత్వం ఎన్నో ప్రజాహిత, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అడుగు జాడల్లో మనమందరం నడవాలన్నారు. ఈరోజు సమాజంలో అనేక అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ నిజాయితీ, కృషి, పట్టుదలతో గొప్పవారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు రామ్మోహన్, శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్, దళిత సంఘాల నాయకులు బీసీఆర్ దాస్, బి కే ఎస్ ఆనంద్ మందల రమేష్, మాల మహానాడు ఓబులేసు, సాంఘిక సంక్షేమ శాఖ సూపర్డెంట్లు, వార్డెన్లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు...

**ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గంగాధర్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాలలో ఎస్సీ వసతి గృహాలలో మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించకపోతే చర్యలు తప్పవని ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజినమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ లు పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని వారు సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని విద్యాభివృద్ధి సాధించాలని విద్యార్థులకు సూచించారు. వచ్చే ఏడాది పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని వారు ఆకాంక్షించారు. వసతి గృహంలో వసతులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు అన్ని సౌకర్యాలు అందజేయాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. ప్రభుత్వము అందజేస్తున్న సౌకర్యాలు మీవరకు చేరుతున్నాయా లేదా అని విద్యార్థులతో ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తు కోసం పరితపిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షను ప్రతి ఒక్క విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ నివాళులు**



**శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి వేడుకలు శనివారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన పిజిఆర్ ఎస్ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. దామోదరం సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన మహనీయ నాయకుడు. నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరతకు ప్రతీకగా నిలి చిన ఆయన ప్రజాహిత పాలనకు కట్టుబడి పని చేశారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్ల పథకానికి రూపకల్పన చేయడం, పేదల సంక్షేమం కోసం సుమారు ఆరు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. వివక్ష తను ఎదుర్కొన్న కాలంలో విద్యతో ఉన్నత స్థాయికి చేరుకుని, విద్య ప్రాముఖ్యతను సమాజానికి చాటి చెప్పిన మహనీయుడిగా ఆయనను సభలో వక్తలు స్మరించారు. సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ సందర్భంగా సంజీవయ్య ఆశయాలను ఆచరణలో పెట్టి, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీఆర్ఓ రామ సుబ్బయ్య, జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రెడ్డి బాలాజీ, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఏపీ మ దిగా కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, ఎన్.టి. రామాంజనమ్మ (సభ్యులు, ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్), డీవీఎంసి సభ్యులు, వివిధ సంఘాల నాయకులు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ

**మల్లన్న ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి.. మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**కళ్యాణ్ దుర్గం రూరల్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలపై మల్లన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ.... మహాశివరాత్రి పండుగ పర్వదినాన నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీశైలం మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలను మాజీ ఎంపీ తలారి రంగయ్య తెలిపారు.




# ధర్మవరం ఆసుపత్రికి రూ.60 లక్షల ఆధునిక వైద్య పరికరాలు

**ప్రజారోగ్యానికి మంత్రి సత్య కుమార్ ప్రత్యేక కృషి**

**హరీష్ బాబు**

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కీలక అడుగు పడింది. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ చొరవతో, సహకారంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ తమ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.60 లక్షల విలువైన ఆధునిక వైద్య పరికరాలను పోతుకుంట ఏరియా ఆసుపత్రి కు అందజేసింది. ఈ ఆధునిక పరికరాల రాకతో ధర్మవరం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి మరింత సదుపాయాలతో సిద్ధమైంది. ముఖ్యంగా అత్యవసర వైద్యం, ప్రసూతి సేవలు, ఐసీయూ చికిత్సలు మరియు సాధారణ రోగులకు చికిత్సలో నాణ్యత మరింత మెరుగుపడనుంది. సిఎస్ఆర్ నిధులతో అందించిన వైద్య పరికరాలలో సిటిసి మిషన్, స్ట్రెచర్లు, ట్రాలీలు, పల్స్ ఆక్సీమీటర్లు, బ్లడ్ అండ్ ఫ్లూయిడ్ వార్మర్స్, ఫీటల్ డాప్లర్లు, క్రాష్ కార్ట్ ఎమర్జెన్సీ మెడిసిన్ ట్రాలీలు, ఓటి లైట్ సింగిల్ డోమ్, సక్షన్ అప్పారేట్స్, ఈఎన్టీ హెడ్ లైట్, ఈసీజీ మిషన్, మల్టీ ప్యారా మానిటర్లు, ఎల్డీఆర్ టేబుల్, ఐసీయూ బెడ్స్, నార్మల్ వార్డు బెడ్స్ వంటి అనేక అత్యాధునిక పరికరాలు ఉన్నాయి. ఈ పరికరాల ద్వారా అత్యవసర చికిత్సలు వేగంగా, సమర్థవంతంగా అందించగల సామర్థ్యం ఆసుపత్రికి పెరిగింది. ఈ వైద్య పరికరాల ఏర్పాటు కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., ధర్మవరం ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి, చొరవ వల్లే ఈ స్థాయి ఆధునిక వైద్య సదుపాయాలు ధర్మవరం ప్రాంతానికి అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆధునిక పరికరాల రాకతో పోతుకుంట ఏరియా ఆసుపత్రి సేవల ప్రమాణం మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని తెలిపారు.







# రాయలసీమ స్థితిగతులు మార్చేలా రాష్ట్ర బడ్జెట్

**వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేశారు**
**బడ్జెట్ పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన**
**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిని కలిసిన సునీత**
**బడ్జెట్ కేటాయింపులపై కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** రాయలసీమ స్థితిగతులు మార్చే విధంగా ఏపీ బడ్జెట్ ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రంలోని మహిళా ఎమ్మెల్యేలతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిశారు. బడ్జెట్ లో పలు రంగాలకు కేటాయింపులపై ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయింపుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని వలన అనంతపురం జిల్లాకు అత్యధికంగా మేలు చేకూరే అవకాశం ఉందన్నారు. జిల్లాలో హార్టికల్చర్ పంటలు ఎక్కువగా సాగవుతున్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కేటాయింపుల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి నుంచి ఎగుమతులు, పండ్ల ఆధారిత పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. మరోవైపు వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం కూడా మంచి పరిణామం అన్నారు. దీని ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదం కానుందన్నారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయింపుల వలన గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసినట్లైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందన్నారు. జల వనరుల శాఖకు రూ.18,224 కోట్లు కేటాయించడం వలన ప్రధాన ప్రాజెక్టులు దాదాపు పూర్తి చేసే పరిస్థితి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖకు రూ.6357 కోట్లు కేటాయింపుతో ఈ ఏడాది ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతాయన్నారు. జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయింపుల వలన రాప్తాడు నియోజకవర్గం వంటి ప్రాంతాల్లో జరుగుతున్న పనులు పూర్తవుతాయన్నారు. మరోవైపు సంక్షేమ పథకాలకు ఎక్కడా తగ్గకుండా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయింపులు జరిగాయని.. మొత్తంగా ఇది ప్రజారంజక బడ్జెట్ అని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# మహాశివరాత్రి ఉత్సవాలకు సన్నాహాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలోని కోనేటి శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం గర్భగుడి సహా పరిసర ప్రాంతాలను విద్యుత్ వెలుగుల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దేవతా చిత్రాలతో వెలుగుల పటాలను ఏర్పాటు చేసి ఆలయాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో ముస్తాబు చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఆలయం ప్రకాశవంతంగా కనిపించేలా ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. భక్తుల కోసం మహాన్యాస రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, అభిషేక సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి విక్రమార్కయ్య శర్మ, మామిళ్ళపల్లి ప్రసాద్ శర్మ వెల్లడించారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, ప్రసాదం, క్యూలైన్ వ్యవస్థ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని **వారు తెలిపారు**

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండాపురంకు నిర్మిస్తున్న బిటీ రోడ్డు భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోటి రూపాయల వ్యయం చేపట్టనున్న రోడ్డు నిర్మాణంకి భూమి పూజా కార్యక్రమం మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు దీర్ఘకాలంగా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు సమస్యను మంత్రి సవితమ్మ సహకారంతో తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, గోరంట్ల సర్పంచ్ సరోజ నాగే నాయక్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గోరంట్ల పాలసముద్రం, గౌనివారిపల్లి సింగల్ విండో అధ్యక్షులు బెల్లం చెరువు చంద్ర, రవికుమార్, పచ్చ అశోక్, మాజీ యంపిపి నిమ్మల విద్యాధరణి, యువ నాయకులు నిమ్మల శ్రీధర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, తిరుపాల్, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, బీజేపీ జనసేన అధ్యక్షులు లక్ష్మీనారాయణ, యువదళం సింగల్ విండో మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ నబిరసూల్, దేవాంగం శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరంగారెడ్డి, మాల్లపల్లి మహమ్మద్, పంచాయతీ అధ్యక్షులు సురేష్, నాయాజ్, సికిందర్ హరికుమార్ మంజునాథ్, కుమార్ నరేష్, సూరి లక్ష్మయ్య, నరేంద్ర, శేఖర్, వేణుగోపాల్, వెంకటేష్, నరసింహులు, పసుపులేటి శ్రీనివాసులు, బొట్టు శ్రీనివాసులు, మహమ్మద్, కురవ మల్లికార్జున, కలీం అచ్యుత్ చౌదరి, వృషభ, సోమశేఖర్, హుసేన్ ఖాన్, ఎస్సి నారాయణ, శంకర రాజారెడ్డి, బాలకృష్ణ, హరీష్, సుభహాన్, శ్రీశైలం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తు

**పుట్లూరు, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఎక్సైజ్ శాఖ పరిధిలో 3 మద్యం దుకాణాలకు దరఖాస్తు కోరుతున్నట్లు ఎక్సైజ్ సిఐ బి. ఆర్ నాయుడు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో ఫిబ్రవరి 21సా.5గం లోపు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులకు ఫిబ్రవరి 23 న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో షాపుల ఎంపిక జరుగుతుందని ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఇతర వివరాల కోసం తాడిపత్రి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# గొర్రెల మందపై చిరుత దాడి..

**6 గొర్రెలు మృతి**



**అగలి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నరసంబూది గ్రామ సమీపంలో ని వద్దమ్మ దేవాలయం సమీపంలో శుక్రవారం సాయంత్రం గొర్రెలు మందపై చిరుత దాడి చేయడంతో 6 గొర్రెలు మృతి చెందినట్లు బాధిత రైతు బాలయ్య తెలిపాడు. ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామానికి చెందిన బాలయ్య తనకున్న గొర్రెలను మేత కోసం తీసుకెళ్లిన సమయంలో చిరుత గొర్రెలపై దాడి చేస్తూ వచ్చిందని తెలిపాడు. ఈ విషయాన్ని అటవీ శాఖ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడు కి గ్రామస్తులు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని వాటికి పంచనామా చేసి దహనం చేశారు. నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. గత కొన్ని రోజుల నుండి చిరుత నరసంభూది గ్రామ పరిసర ప్రాంతంలోనే తిరుగుతుందని గ్రామప్రజలు తెలి య జేస్తున్నారు. ఈసందర్భంగా ఆ ప్రాంతంలో అడవికి నిప్పు మానవాళికి ముప్పు, మన అడవిని మనమే కాపాడుకొందాం అనే నినాదం తో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జయప్ప తదితరులు ఉన్నారు.

# ఉదిరిపికొండలో స్పెషల్ రెవిన్యూ గ్రామ సభ

**రీ సర్వే డి టి ప్రసాద్. వీఆర్వో లక్ష్మణ హాజర్..**



**కూడేరుమేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామ నందు శనివారం ప్రత్యేక రెవెన్యూ గ్రామసభ అధికారులు ఏర్పాటు చేశారు. గ్రామ పరిపాలన అధికారి లక్ష్మణ్ అధ్యక్షతన, ప్రత్యేక అధికారి డిటి ప్రసాద్ లు హాజరు కావడం జరిగినది. రెవిన్యూ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ఈగ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యం రైతులు ఎదురుకుంటున్న భూ సమస్యలు పైనగ్రామసభను నిర్వహిస్తున్నారని, తెలిపిన వెంటనే పోల మహేష్ కలగజేసుకొని గత వైస్సార్సీపీ ప్రభుత్వం లో 365 మంది రైతుల సాగు భూములను ఉద్దేశ్య పూర్వకంగా తొలగించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు అధికారుల నుండి ఎటువంటి స్పందనలు లేకపోవడం రైతుల దౌర్భాగమని. ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లాలో గ్రీవెన్స్, డేమీకోసం పలు కార్యక్రమాలలో అధికారులకులో ఎన్నో అర్జీలను అందజేశామన్నారు. ఇంతవరకు రైతుల సమస్యలను తీరలేదు, రెవిన్యూ గ్రామ అధికారి లక్ష్మన్న మాట్లాడుతూ ఏడు సంలుగా ఈ సమస్య పైన రైతులు పోరాడుచుండడం తెలుసు కొని త్వరలో మన గ్రామ రెవెన్యూ పంచాయతీ లో భూ సర్వే ప్రభుత్వం చేపడుతున్నట్లు అందులో తప్పకుండ భూ సమస్యలు రైతులకు పరిష్కారం మార్గం అవుతుందని రైతులకు తెలియజేశారు రీ సర్వే డిటిప్రసాద్ మాట్లాడుతూ అధికారులపై నమ్మకం ఉంచండి ఆరు నెలలు లోపు మీకు న్యాయం జరిగే విదంగా మేము ప్రయత్నిస్తామని తెలియ జేయడంతో రైతులు శాంతించి అర్జీలను ఇవ్వడం జరిగినది. ఈ సమావేశం లో పోల మహేష్, వీరుపాక్షి, విరభద్ర, మహబూబ్ బాష, నరసయ్య, సుధాకర్ నాయక్, భం భం స్వామి, మీసుగా ఎర్రస్వామీ, వంశీ, సుంకన్న, మల్లప్ప, భాస్కర్, రామాంజినేయులు తదితరులు రైతులు పాల్గొన్నారు.

# జామ తోటకు నిప్పు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం నుండి హిందూపురం వెళ్లే దారిలో కుల్బందర్ మోహన్ సింగ్ (పంజాబీ) చెందిన జామ తోటలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో జామ చెట్లు కాలిపోయాయి. పక్క తోటలో పనిచేసే వ్యక్తి రామచంద్ర గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాడు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలని ఆర్పారు. తోటలో పని చేసే వ్యక్తి హబీబ్ తెలిపిన వివరాల మేరకు ఆకతాయిలు ఎండు గడ్డికి నిప్పుండించారు. దీంతో మంటలు తోటలోకి వ్యాపించి జామ చెట్లు, డ్రిప్పు పైపులు కాలిపోయి దాదాపు రూ. 3లక్షల వరకు నష్టం జరిగిందని మొత్తం 76ఎకరాల తోటలో 8ఎకరాల వరకు జామ చెట్లు కాలిపోయాయని తెలిపాడు. ఫైర్ ఆఫీసర్ వెంకటేశులు, రంగనాథం, రమణప్ప, మధుసూదన్, జయప్రకాష్, మంటలను ఆర్పారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన అడిషనల్ జడ్జి



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన లేపాక్షి లోని శ్రీ దుర్గా వీరభద్ర ఆలయాన్ని అనంతపురం ఫస్ట్ క్లాస్ అడిషనల్ జడ్జ్ సత్యవాణి కుటుంబ సమేతంగా సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పకళలను గైడ్ విరూపణ ద్వారా ఆమెకు వివరించడం జరిగింది, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, గణపతి విగ్రహం, అర్ధాంతం కాగిన కళ్యాణమండపం, విరుపణ రక్తచాయలు, వేలాడే స్తంభం తదితర వాటిని చూసి తన్మయిత్వం చెందారు, ఆ తర్వాత ఆలయంలో దేవదామూర్తులకు ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించి, ఆలయ మర్యాదలతో వారిని సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చైర్మన్ కరణం రమానందన్, ఈవో నరసింహమూర్తి, అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, సిఐ జనార్దన్, ఎస్సై నరేంద్ర హిందూపురం కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌడనహళ్లి పంచాయతీలో రచ్చబండ ఐడెంటిటీ డిజిటలైజేషన్ కార్డుల నిర్వహణ..

**- కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు.**



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి పంచాయతీలో వైయస్సార్సిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ ఐడెంటిటీ కార్డ్, డిజిటలైజేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి జే.ఎన్, నాగభూషణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి, శివకుమార్, మాజీ వక్కలిక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, నాగరాజుగౌడ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, తాలూకా సోషల్ మీడియా అధ్యక్షులు మాలే గౌడ, పంచాయతీ అధ్యక్షులు కిషోర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టీడీ, పల్లి, రంగనాథ్, క్రిస్టియన్ మైనారిటీ వింగ్, అధ్యక్షులు నరసింహ సర్పంచ్ హనుమతే గౌడ, ఎంపీటీసీ జీఎం, రంగప్ప, సర్పాగౌడ, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి గిరిజనుడు, తండావాసులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చాలి

### – కురుగుంట సేవాలాల్ కాలనీ పర్యటనలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గిరిజనులు, తండావాసులకు, ఆదివాసులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లబ్ధి అందేలా చూడాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అధికారులకు ఆదేశించారు. శనివారం అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట సేవాలాల్ కాలనీలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేసి, సమస్యలు పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ మాట్లాడుతూ జాతీయ ఎస్టీ కమీషన్ విధి విధానాలు, పని తీరుపై వివరించడం తన బాధ్యతగా తెలుపుతూ ఉన్నానని, అధికారులు తమ పరిధిలో ఎస్టీ గిరిజనుల, తండా వాసులకు, ఆదివాసులకు అందాల్సిన ప్రభుత్వ లబ్ధి అందేలా చూడాలని, లేదంటే జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు అందితే ఢిల్లీ కి అధికారులు రావాల్సి ఉంటుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన అన్ని ప్రభుత్వ పథకాలను అందేలా అధికారులు సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. అధికారుల నుండి పనులు కానప్పుడు గిరిజనులు కోర్టులను ఆశ్రయించాలంటే కోర్టు ఫీజు కూడకట్టుకోలేని వారికి ఈ జాతీయ ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, ఒక ఫిర్యాదు చేస్తే చాలు తప్పకుండా న్యాయ బద్ధంగా ఉంటే తప్పకుండా పని జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇస్తామని, కమిషన్ కి జ్యుడీషియల్ అధికారాలు ఉన్నాయన్నారు. ఎస్టీలకు సంబంధించిన సమస్యలను ఎన్.సి ఎస్టి గ్రామ్స్. జిఓవి. ఇన్ అ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో ఫిర్యాదు చేయవచ్చని, వాటిని వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికి త్రాగునీరు, ఉపాధి హామీ అమలు, గ్రామీణ రహదారులు అభివృద్ధి, జాతీయ రహదారుల అభివృద్ధి, రేషన్ తదితర అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సుమారు 100 జిల్లాలలో గిరిజనుల ప్రాంతాల్లో తిరిగి వారికి న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక్కడ కొన్ని సమస్యలు మా దృష్టికి రావడం జరిగిందని, వాటిపై అవగాహన కల్పించడం మా బాధ్యత అని, అధికారులు అహంకారం చూపరాదని, ప్రజలకు సేవ మాత్రమే చేయాలన్నారు. సమస్యలు మాకు తెలిపితే వెంటనే దానిని టేకప్ చేస్తామన్నారు. ఆర్డీఓ కేశవనాయుడు మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూకి సంబంధించి చట్టప్రకారం సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిటీడబ్ల్యుఓ శ్రీనివాసరావు, రూరల్ తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, ఏఐబిఎస్ఎస్ ఏపి స్టేట్ ప్రెసిడెంట్ బాన్సోత్ చక్రి నాయక్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ బడ్జెట్‌తో అభివృద్ధి పథంలో ఏపీ

**స్వర్ణాంధ్ర 2047 లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబాటు : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్ర రూపురేఖలు మార్చుతుంది : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**

**సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీకి మెగా బడ్జెట్ : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షంలి**

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గతి తిప్పేలా, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు తెలిపారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో దూసుకుపోయేలా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3,32,205 కోట్ల బడ్జెట్ ఏపీ ముఖ చిత్రాన్ని మార్చనుందని బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. 2026–27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ప్రధాన కార్యక్రమాల గురించి వివరించారు. వీటిలో ప్రధానంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకునేలా బడ్జెట్ కొత్త కార్యక్రమాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వివిధ రంగాల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయన్నారు. రాయలసీమ గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ – రూ.30 వేల కోట్లు, 3 సిటీ ఎకనమిక్ రీజియన్లు-విశాఖ, అమరావతి, తిరుపతి, వీబీ జీ రాం జీ పథకం-రూ. 8,365 కోట్లు, ఏపీ వెల్త్ ఫండ్ -- రూ. 100 కోట్లు, నేతన్నలకు ఉచిత విద్యుత్-పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఇవ్వాలని నిర్ణయం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు దీంతో లక్ష కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. ఇక పాఠశాలలు, హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పన -- రూ. 1800 కోట్లు, ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ౧=వణా (బిల్ డిస్కౌంటింగ్ విధానానికి డిజిటల్ ప్లాట్ ఫాం) అమలు, క్వాంటం కంప్యూటింగ్– రూ. 638 కోట్లు, దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయనున్నట్లు బండారు శ్రావణి శ్రీ చెప్పుకొచ్చారు. పోలీసులకు 3 వేల కొత్త పోలీస్ వాహనాలను అందించనున్నట్లు తెలిపారు. మొత్తం రూ.3,32,205 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో సంక్షేమం 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు...) 15 శాతం కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.





## రాతిదూలం లాగుడు పోటీలు .. -ప్రారంభించిన గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి మేజర్ న్యూస్ :** మండలంలోని వంకరాజు కాలువ పంచాయతీ పరిధిలోగల నెమలపల్లి గ్రామం నందు ప్రసిద్ధి చెందిన పెన్నప్ప దేవాలయం నందు శ్రీశ్రీ ఎర్రితాత మరియు పకీరప్ప స్వామి రథోత్సవం సందర్భంగా రాతిదూలం పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. వంక రాజు కాలువ మరియు నెమలపల్లి గ్రామ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై రాతిదూలం లాగుడు పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గారు మాట్లాడుతూ గుత్తి మండలం గానీ పామిడి మండలం గాని గుంతకల్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఇలాంటి పోటీలు నిర్వహించిన ముందు వరుసలో గుమ్మనూరు కుటుంబం ఉండి ఇలాంటి ఆచారాలను ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు,అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ వంతుగా 50వేల రూపాయలు గ్రామ పెద్దలకు గుమ్మనూరు ఈశ్వర్ గారు అందజేశారు ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



## అణగారిన వర్గాలకు దామోదరం సంజీవయ్య అందించిన సేవలు ఎనలేనివి

### – జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వడ్డే వెంకట్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అణగారిన వర్గాలకు అందించిన సేవలు ఎనలేనివని జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ వడ్డే వెంకట్ కొనియాడారు. శనివారం స్థానిక జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సంస్థ అధ్యక్షులు వడ్డే వెంకట్, కార్యదర్శి కమ్మన్న, గ్రంధాలయ అధికారులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రూపొందించిన నూతన క్యాలెండర్‌ను వడ్డే వెంకట్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నో సంస్కరణలు, పేదలు, అణగాడిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అనంతరం గ్రంథాలయ ఛైర్మెన్ ను, పదోన్నతి పొందిన ఉద్యోగులు శాంతిమూని, హృషికేస్ , గ్రంధాలయ సెక్రటరీగా భాధ్యతలు చేపట్టిన కమ్మన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కమ్మన్న,సంఘ నాయకులు జాన్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి రాజా రమేష్,న్యాయవాదులు వెంకట సుబ్బన్న, నరసింహులు, ప్రతాప్ రెడ్డి. సభ్యులు లక్ష్మీనారాయణ, సునీల్ కుమార్, శాంతిముని, హృషీకేశ్, ఆంజనేయులు, నాగరాజు, మనోహర్, సూర్యనారాయణ, రజనీకాంత్, బాబురావు, అశోక్, శ్రేయాన్స్, రవికుమార్ నాయుడు, రాజా, తులసిరాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను శనివారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి హనుమంతరాయప్ప కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎక్సైజ్ స్టేషన్ లోని కేసు రికార్డ్ లను వారు పరిశీలించారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు మద్యం దుకాణాలను అదేవిధంగా అమరాపురం, గుడిబండ మండలాలకు చెందిన మొత్తం నాలుగు మద్యం షాపులకు 2024-26 సంవత్సరం కాను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ రీనోటిఫికేషన్ జారీ చేయడమైనదన్నారు.. ప్రతి అప్లికేషన్ కు రెండు లక్షలు అప్లికేషన్ ఫీజు నాన్ రిఫండబుల్ చెల్లించాలన్నారు.. అప్లికేషన్ చివరి తేదీ 21- 02- 2026, ఆఖరి తేదీ. 23.02.2026 న ఉదయం 08.00 గంటలకు సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు డ్రాల్ ఆఫ్ లార్ట్స్ తీయబడుతుందన్నారు. కావున ఆసక్తి గలవారు అప్లికేషన్లు ఆన్లైన్ కానీ ఆఫ్లైన్ గాని అప్లికేషన్ వేసుకోవచ్చునని వారు తెలిపారు. అప్లికేషన్ చేయువారకు ఏవైనా సందేహాలు ఉంటే మడకశిర ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.












## తిమ్మమ్మ మర్రిమానును సందర్శించిన జిల్లా ఎస్పీ

**–లేపాక్షి, హేమావతి, తిమ్మమ్మ మర్రి మాను, కాటి కోటేశ్వర ఆలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేపడతాం**

**– జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**

శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: నంబులపూలకుంట మండలం గూటిబైలు గ్రామ పరిధిలోని తిమ్మమ్మమర్రిమాను తిమ్మమాంబ అమ్మ వారి ఆలయాన్ని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ శనివారం సందర్శించి తిమ్మమాంబ, బాల వీరయ్యలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి మహోత్సవం పురస్కరించుకొని భద్రత ఏర్పాట్లకు సంబంధించి ఎస్పీ, కదిరి డిఎస్పీ శివన్నారాయణ స్వామితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా భారీ కేడింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను సమీక్షించి సూచనలు చేశారు. శనివారం సాయంత్రం నుంచి భద్రత ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుని ఎటువంటి ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు, డ్రోన్, నైట్ విజన్ డ్రోన్ల ద్వారా నిఘా ఉంచుతామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. అన్ని శివ క్షేత్రాలలో శివరాత్రి పండుగ సందర్భంగా పోలీస్ శాఖ భద్రతా పరంగా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ గారి వెంట కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి, సిఐలు నిరంజన్ రెడ్డి ,నాగేంద్ర , ఎస్ఐ లు నరసింహులు ,మక్బూల్ సుమతి , కృష్ణ మూర్తి సిబ్బంది ఉన్నారు.













# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధికి పెద్ద పీట

**- బిజెపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధికి పెద్ద పీట వేశారని బిజెపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, మౌలిక వసతులు, ప్రాంతీయ సమతుల అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం విభిన్న రంగాలకు భారీగా నిధులను కేటాయించిందని, విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి రూ.28వేల కోట్లు కేటాయించారన్నారు. రాయల సీమలో గ్లోబల్ హార్టీ కల్చర్ క్లబ్ స్థాపనకు భారీ పెట్టుబడులు ప్రతిపాదించారని, భద్రతకు ప్రాధాన్యత నిస్తూ ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యంగా ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తిరుపతిని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం హర్షణీయం. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 2026లో వ్యవసాయ రంగం కు రూ.11,745.21కోట్లు కేటాయించారు. అలాగే వైద్య రంగానికి రూ.19,306.04 కోట్లు, బీసీ వెల్ఫేర్ కు రూ.23,650.88కోట్లు పట్టణాభివృద్ధికి రూ.14,538, విద్యుత్ రంగం కు రూ.13,935 కోట్లు అలాగే రాష్ట్ర రాజధాని నిర్మాణానికి రూ.6,000 వేల కోట్లు కేటాయించారు. మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, రాజధాని నిర్మాణం, సమన్వయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి దిశగా తీసుకు వెళ్ళటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెట్టటం ఖాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్రంలో, కేంద్రంలో డబల్ ఇంజిన్ సర్కారు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు.

# తాడిమర్రిలో చిరుత పుకార్లు.. ప్రజలు భయపడవద్దు

**అటవీ శాఖ స్పష్టీకరణ,**



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ముస్లిం ఈద్గా -- మేడిమేకలపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి చిరుత పులి సంచరిస్తోందని పుకార్లు సోషల్ మీడియాలో షికార్లు చేశాయి. కొంతమంది వాట్సాప్‌లో రాత్రి వేళ రోడ్డుపై సంచరిస్తున్న చిరుత ఫోటోను షేర్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. మేడిమేకలపల్లి నుంచి తాడిమర్రి వైపు వస్తున్న నాగరాజు అనే వ్యక్తికి దాడితోటకు చెందిన ఓ వ్యక్తి "ముందు వెళ్లొద్దు, అక్కడ చిరుత పోతుంది" అని చెప్పడంతో వాహనాన్ని ఆపినట్లు తెలిపారు. ఈద్గా వైపు నుంచి రహదారి అవతల ఉన్న జొన్నచొప్ప తోటలోకి ఏదో జంతువు వెళ్లినట్లు కనిపించిందని చెప్పారు. అయితే తనకు దూరం చూపు తక్కువగా ఉండటంతో అది నక్కా లేక పులినా స్పష్టంగా గుర్తించలేకపోయానని నాగరాజు వివరించారు.అటవీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రాత్రి 10:30 గంటల నుంచి తాడిమర్రి పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలు, మసీదు--దర్గా పరిసరాలు, మేడిమేకలపల్లి ప్రాంతాలను పరిశీలించారు. అడుగుజాడలను పరిశీలించగా అక్కడ నక్క (ఇండియన్ ఫాక్స్ ) ,కుక్క అడుగులే గుర్తించినట్లు అధికారులు తెలిపారు.అలాగే వాట్సాప్‌లో ప్రచారం చేసిన చిరుత ఫోటోను పరిశీలించగా, అది 2018లో రాజస్థాన్‌లోని ఒక రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో తీసిన పాత ఫోటో అని, దానిని ఎడిట్ చేసి ప్రస్తుతం జరిగినట్లు ప్రచారం చేస్తున్నట్లు గుర్తించారు.మండల పరిసర గ్రామాల రైతులు, కూలీలు, పశువుల కాపరులు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అటవీ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం తాడిమర్రి పరిసర ప్రాంతాల్లో చిరుత సంచారం లేనట్లు అధికారులు తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణలేని సమాచారం నమ్మకూడదని, అధికారుల సమాచారం ఆధారంగా మాత్రమే స్పందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలనలో అటవీ శాఖ బీట్ అధికారులు జి. వెంకట రమణ, సి. గిరీష్ పాల్గొన్నారు.

## నేడు కాటికోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**-మంత్రి సత్య కుమార్ యాదవ్ రాక**



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిమర్రి మండల పరిధిలోని కాటకోటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రాధాన్యం ఉన్న ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.ఆదివారం జరగనున్న బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తుల రాకపోకల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య చర్యలు వంటి అంశాలపై నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, సేవా కార్యక్రమాలు, వైద్య సదుపాయాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, మండల అధ్యక్షుడు దేవర రాము, ధర్మవరం రూరల్ అధ్యక్షుడు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి ఆరవేటి ఆనంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వన్నూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సోనాక్షి



**హిందూపురం మేజర్ న్యూస్:-** విద్యుత్ శాఖ రిటైర్డ్ జే ఏ ఓ నారాయణ మనవరాలు సోనాక్షి(13) సేలం లో జరిగిన నేషనల్ లెవెల్ జిమ్నాస్టిక్ పోటీ నందు, హైదరాబాదులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ 14 సంవత్సరాల లోపు బాలికల పోటీ లో బంగారు పతకము, రాష్ట్రస్థాయి పోటీల లో 10 పతకాలు సాధించి అందరి మన్ననలు పొందినది. యోగా నందు కూడా మంచి ప్రావీణ్యం కలదు. ఇన్ని పతకాలు సాధించినందుకు వారి కుటుంబ సభ్యులు అమ్మమ్మ శారద, తల్లి మాధవి చాలా సంతోషం వ్యక్తం చేశారు. హిందూపురం డివిజన్ మానవ హక్కుల పరిరక్షణ సమితి చైర్మన్ నందకుమార్ ,వర్కింగ్ చైర్మన్ దేవాంగం శంకరప్ప ,కార్యదర్శి శివన్న ఆశీర్వదించి అభినందనలు తెలిపినారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎంఎన్‌సి ప్రతినిధులు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** ప్రముఖ ఎం ఎన్ సి కంపెని ప్రతినిధులు తారుక్, ఇంచార, ప్రత్యూష, స్వరూప్, వైష్ణవి, నగేష్, అపూర్వ, ప్రేమ్ సాయి లేపాక్షి వీరభద్ర స్వామి ని దర్శించుకున్నారు.ఈ మేరకు ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక దర్శనం కల్పించి వారికి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం వారు ఆలయ శిల్పకళ ను చూసి మైమరచిపోయారు... వారితో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు ఘన నివాళి



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** 2019లో జరిగిన పుల్వామా దాడిలో ప్రాణ త్యాగం చేసిన అమర వీర జవాన్లను స్మరించుకుంటూ దాడి తోటలో శని వారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ పాల్గొన్న వారు పుష్పాంజలి ఘటించి, మౌన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, పుల్వామా అమరవీరుల త్యాగం దేశానికి స్ఫూర్తిదాయకమని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. దేశ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్, ధర్మవరం రూరల్ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, ప్రధాన కార్యదర్శి ఆనంద్, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు జి. గంగులప్ప, వన్నూ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ సాకే ఓబులేసు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగార్జున, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రమణయ్య, మండల ఉపాధ్యక్షుడు రమణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పోతలయ్య, రామాంజనేయులు, రంగయ్య, కుల్లాయప్ప, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దేశ సేవలో ఉన్న జవాన్లకు అండగా నిలబడాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ముగిసింది.

## క్రికెటర్ నీలం అశోక్ కు ఘనంగా సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ లో శ్రీ సత్య సాయి జిల్లా జట్టుకు విజయం అందించిన ఉపా ధ్యాయ క్రికెటర్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ క్రికెట్ నీలం అశోక్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో ఫైనల్ లో శ్రీ సత్య సాయి జిల్లా జట్టు అనకాపల్లి జిల్లా జట్టుపై ఫైనల్ లో విజయం సాధించింది. జట్టు విజయంలో కీలకపాత్ర వహించిన గోరంట్ల మండల క్రికెటర్ నీలం అశోక్ గోరంట్ల మండల క్రికెట్ టీం జట్టు ఎమ్మార్సీ నందు ఘనంగా పూల మాలలు వేసి శాలువా సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ స్థాయికి రావడానికి చిన్నప్పటి నుంచి క్రికెట్ పట్ల ఉన్న ఆసక్తి అని, తోటి ఆటగాళ్ళ ప్రోత్సాహం మరువలేనిది అని తెలిపారు. రాష్ట్ర స్థాయి టీంలో ఆడటం మరచిపోలేని అనుభూతి అన్నారు. మండల క్రికెట్ జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహం మరువ లేనిదని కొనియాడారు. పీడీ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ ప్రతి యేటా నిర్వహించడం జరుగుతుంది. అందరూ సన్నద్ధంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రాజు, మహేష్, నరేష్, హనుమంత చంద్రమౌళి, శేషాద్రి నాగభూషణ, నాగేంద్ర, బాలు, రవీంద్ర, సాయి మహేష్, కేశప్ప, వెంకటరాముడు, మదన్, లక్ష్మీరాంనాయక్, రాజేష్, ఈశ్వరయ్య, బేబీ సాయి తపస్వి దాస్, చిన్నారులు సోమనాథ్, ద్వారకనాథ్, సాయి సుధా స్టూడియో యజమాని హనుమంత రెడ్డి, ఫోటోగ్రాఫర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి, సాగునీటి వనరులకు నిధులు కేటాయింపులో అన్యాయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి రూ. 3.32,205 లక్షల కోట్ల అంచనాతో శనివారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 4శాతం నిధులు కేటాయింపులు చేసి తీవ్ర అన్యాయం చేసిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. పప్పు శనగ జొన్నలు మొక్కజొన్న టమోటా పత్తి, పండ్ల తోటలు ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు ధరల స్థిరీకరణ నిధి కి 3వేల కోట్లు కేటాయించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తుంటే 500 కోట్లు మాత్రమే కేటాయించడం, వ్యవసాయ యాంత్రికరణ సబ్సిడీ పథకానికి,పంటలు బీమా కు నిధులు కేటాయింపు నామ మాత్రంగా కేటాయించి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆదుకోవడానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ప్రస్తుత ఖరీఫ్,రబీలో మొక్కజొన్న, పప్పు సెనగ, మార్కెట్లో ధర లేక ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నష్టానికి అమ్ముకున్న పరిస్థితిలో మాత్రం ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కాపాడుతున్నామని చెప్పడం చూస్తే హస్యాస్పదంగా ఉన్నది 2025 సంవత్సరంలో 36 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే జిల్లాలో సాగునీటి రంగానికి ప్రధానంగా హంద్రీనీవా పూర్తి చేయడానికి అవసరాలకు తగ్గట్టు నిధులు కేటాయించకుండా రైతులను తీవ్ర నిరాశకు గురి చేశారు కావున బడ్జెట్లో వ్యవసాయ రంగానికి సాగునీటి రంగానికి నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# పరిగి చెరువు ఒక్కటి.. చెరువులో మట్టి తరలించడానికి రెండు బ్యాచులు

**ఒక రాజు అనేవాడు వేటాడేటప్పుడు అడవి ప్రకాశవంతంగా కనిపిస్తుంది అని,అలాగే పరిగిచెరువులో అక్రమంగా మట్టి తరలిస్తున్నా సన్నివేశం చూస్తుంటే ఎంత ఎక్కువ మట్టి తరలిస్తే అంత పెద్ద స్థాయిలో కోటీశ్వరులు కావొచ్చు అనుకున్నారు.**

**అనిమల్ మూవీలో ఒక డైలాగు ఉంది నాన్న అనేవారు నీకోడుకు కూడా నీలా తయారైతే అప్పుడు తెలుస్తుంది అని, నేను మీలా కానప్పుడు నా కొడుకు మాత్రం నాలా ఎలా తయారవుతాడు అనీ అన్నాను. అలానే పరిగి మండలంలో కూడా మట్టి తరలించేవారు పర్మిషన్ తీసుకొని మట్టి తరలించే సాంప్రదాయం ఉంటే ఇప్పుడు మట్టి తరలించేవారు కూడా పర్మిషన్ తీసుకొని ప్రభుత్వనికి ఆదాయం వచ్చేలా చేసేవాళ్ళము అలాకాకుండా రాత్రి సమయంలో తరలించే వారికి పర్మిషన్ తీసుకోనప్పుడు పగటిపూట తరలించే మేము ఎలా పర్మిషన్ తీసుకోనీ తరలిస్తాము అనే విధంగా ఏర్పాటయింది మట్టి మాఫియా బ్యాచ్.**

**పరిగిమేజర్ న్యూస్:** మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు ఈ నెలలో రెండో శనివారం , ఆదివారం కలిసి రావడంతో విచ్చలవిడిగా హోన్నంపల్లిలో రెండు చోట్ల రెండు జెసిబి లు రెండు టిప్పర్లు సుమారు ఒక 30 ట్రాక్టర్లు పరిగి కు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ధనాపురం హైవే మసీదు పక్కన లోపల రెండు జెసిబి లు ఒక 15 ట్రాక్టర్ల వరకు మట్టి తరలిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులను సంప్రదిస్తే ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదు ఒక అప్లికేషన్ మాత్రం వచ్చింది వాళ్లకు కూడా ఇంకా పర్మిషన్ అప్రూవల్ చేయలేదు అన్నారు. అక్రమంగా మట్టి తరలిస్తున్నారు అనే సంచారం ఇరిగేషన్ అధికారులు సమాచారం ఇవ్వడంతో ఎస్సై రంగడు యాదవ్ సిబ్బందితో కలిసి రెండు టిప్పర్లు ఒక జెసిబి స్టేషన్కు తరలించారు అలాగే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు మూడు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు . పోలీసులు/ ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.






## అరకొర నిధులతో కూటమి ప్రభుత్వం వంచన

### రాష్ట్ర బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి విమర్శ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర బడ్జెట్లో కూటం ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించి... వంచనకు గురి చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ పిఆర్సి, ఐఆర్సి ప్రస్తావన లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు.సిపిఎస్ రద్దు పైన ప్రభుత్వం ఎక్కడ ప్రస్తావించలేదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఒక్క పథకానికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. అన్నదాత సుఖీభవ కేవలం రూ. 6600 కోట్లు మాత్రమే కేటాయించిందనీ, 54 లక్షల రైతుల కుటుంబాలకు 20,000 ఇస్తామన్న హామీ ప్రభుత్వం అరకొర కేటాయింపులతో అన్నదాతలు వంచనకు గురి చేసిందన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు రూ. 7200 కోట్లు పెండింగ్ ఉంటే కేవలం రూ. 1200 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందన్నారు. ఎన్నికలలో హామీలో భాగంగా 19 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాల వరకు ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీ ఈ బడ్జెట్లో ప్రస్తావన లేదన్నారు.. అధికారంలోకొస్తే నిరుద్యోగులకు ప్రతి నేల 3000 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీ వచ్చిన తర్వాత ఈ బడ్జెట్లో నిరుద్యోగుల ఊసే లేదన్నారు..విద్యార్థులకు మహిళలకు కార్మికులకు నిరుద్యోగులకు సామాన్య ప్రజలకు ఈ బడ్జెట్ నిరాశ గురిచేసిందని మండిపడ్డారు.

## మెడికల్ మాఫియాను అరికట్టాలి

### సిపిఐ నాయ కులు నిరసన




**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్ మాఫియా ప్రజల జీవించే హక్కుపై పరోక్ష దాడి కొనసా గిస్తోందని సిపిఐ నాయకులు శనివారం పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ నాణ్య తలేని, బోగస్ మందులు విచ్చల విడిగా మార్కెట్లో ప్రవేశించి వేలాది మంది ప్రజల ఆరోగ్యా న్ని ప్రమాదంలోకి నెడుతున్నాయి.రాష్ట్రంలో మెడికల్ మాఫియా పై ఉక్కుపాదం మోపేందుకు పోరాటానికి పిలుపిచ్చిందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువుగా మారకూడదు, జీవించే హక్కు రాజ్యాంగబద్ధ హక్కు, ఆ హక్కును కాలరాయడానికి ఎవరికీ అనుమతి లేదన్నారు. ఫార్మా స్యూటికల్ కంపెనీల అధిక లాభాల ఆశ, కార్పొరేట్ ఆసుప త్రుల వ్యాపార ధోరణి, పరీక్షల పేరుతో ల్యాబ్ సెంటర్ల భారీ దందా కలిసి ప్రజలను ఆర్థికంగా, శారీరకంగా దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం లేని టెస్టులు, అధిక ధరల మందులు, నకిలీ ఔషధాలు ఇవ న్నీ కలిసి సాధారణ కుటుంబాలపై తీవ్ర భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్ పవన్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కదిరిప్ప ఏఐటీయూసీ జిల్లా నాయకులు మధు నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చలపతి, టౌన్ కార్యదర్శి లియాకత్ ఆలీ, కార్యదర్శి నళ్ళజోడు పవన్ పవన్, మనోహర్, సిపిఐ మండల కార్యదర్శులు, రెడ్డప్ప, ఈశ్వరయ్య, శ్రీరాములు నాయుడు, రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర,వ్యవసాయ కార్మిక సంఘం ఉప ప్రధాన కార్యదర్శి రమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప, నాయకులు అనిల్, రామాంజినేయులు,రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాశివరాత్రి

## వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి పండుగ శివునికి అత్యంత ప్రీతికరమైన మాఘ మాసం వైభవోభ వేతంగా జరుపుకుంటాము. హిందుసాంప్రదాయాలు, శాస్త్రాలపరంగా ఉన్న12 మాసాలలో4 మాసాలు వైశాఖ, కార్తీక, శ్రావణ,మాఘ మాసాలు విశేషంగా జరుపుకుంటాము. అందులో మాఘమాసంను శివరాత్రి మాసముగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మాఘ మాసంలో సాయంత్రకాలము రాత్రి సమయంలో చతుర్దశి ప్రమాణం ఎప్పుడూ ఉంటుందో దాన్ని శివరాత్రిగా జరుపుకుంటాము. శివరాత్రి రోజున లింగోద్భవ కాలము రాత్రి10:30 నుండి12:30సమయంలో జరుగుతుంది. ఆ సమయంలో శివుడు లింగరూపంలో ఉద్భవించాడు.శివుడు సజ్జీవ జాతుడు అష్టదిక్పాలకులు అందరూ ఆయనలోనే లీనమై ఉన్నారు. శివరాత్రి పర్వదినాన ఉదయం 5:30 గంటలకి పంచామృత సైత రుద్రాభిషేకంతో భక్తులకు దర్శనమిస్తాడు. సాయంకాలం నందివాహనంలో గ్రామోత్సవం జరుగును శివరాత్రి రోజు శైవ దర్శనం చేసుకుంటే పరిపూర్ణాయుష్షు,ఆరోగ్యము, దోషనివారణ జరిగి అష్టైశ్వర్యాలు కలుగుతాయని చెప్పారు. శైవ క్షేత్రమైన శివాలయానికి ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ సహకారంతో ఫల పుష్పాది అత్యంత సుందరంగా కళ్యాణోత్సవం జరుగుతాయన్నారు. శ్రీ కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయఈవో వారి సహకారంతో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. భక్తులు శివరాత్రి పర్వదినం రోజున శివయ్యను దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శివాలయం అర్చకులునాగశేషు, కుమార్ స్వామి తెలిపారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**కదిరి, మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్యదేవుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. సేవాలాల్ మహారాజ్ ఆత్మగౌరవం కాపాడిన మహనీయులు. రాజులకు రాజులైన శ్రీ సేవాలాల్ మహారాజ్ సాంస్కృతిని సంప్రదాలను బంజారాల జాతిని ఏకం చేసిన ఆయన కృషిని కాపాడుకుంటామని, మహనీయుడు జాతికి అంకితం చేసి సమాజానికి దిశా నిర్దేశం చేసిన నైవేద్యం పెట్టి ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు బి రాంప్రసాద్ నాయక్, ఎంపిటిసి గోపాల్ నాయక్, పీరే నాయక్, గాజలవారిపల్లితండా పూజారి తిరుపాల్ నాయక్, రైల్వే మాస్టర్ సోమ్లా నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 12వ పిఆర్సి నిధుల ఊసేలేని బడ్జెట్

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన 2026 -27 బడ్జెట్లో 12వ పిఆర్సి పై కనీస ప్రస్తావన చేయకపోవడం జరిగిందని దీనిని తీవ్రంగావ్యతిరేకిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ తాహీర్ వలి, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డి,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ మధుసూదన్, జిల్లాక్రీడల కమిటీ కన్వీనర్ ఆజాం భాషలు పేర్కొన్నారు. బడ్జెట్ నందు ఉద్యోగులకు 1100 కోట్ల బకాయిలు చెల్లించామని కాగిత రహిత పెన్షన్ తీసుకురానున్నామని, ఈ హెచ్ ఎస్ కమిటీ వేసామని, మహి ళలకు సెలవులు ఇచ్చామని గొప్పగా చెప్పారని, చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని విమర్శించారు.

# ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులకు ప్రాధాన్యత పోస్టులు ఇవ్వాలి

### – జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ కు వినతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రాధాన్యత పోస్టులను ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో అల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధానంగా కార్యదర్శి విఎం రవిశంకర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 1993లో అప్పటి చీఫ్ సెక్రటరీ అరోరా ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ శాఖలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత పోస్టులు ఇచ్చేవారన్నారు. పలు శాఖలలో అమలు కావడం లేదని.. ప్రాధాన్యత పోస్టులలో ఎస్సీ, ఎస్టీలు వెనుకబడి ఉన్నారని, అన్ని శాఖల్లోనూ ప్రాధాన్యత పోస్టులు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంలో 2005వ సంవత్సరంలో పార్లమెంటులో 95 వ రాజ్యాంగ సవరణ మేరకు అన్ని ప్రైవేటు విద్యాసంస్థలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రిజర్వేషన్ అమలుపై కేంద్ర ప్రభుత్వానికి కమిషన్ సిఫారసు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సభ్యులు మున్సిపల్ ఇంజనీర్ నరసింహ, నారాయణమ్మ విద్యుత్ అధికారి పాల్గొన్నారు.



## తిమ్మమాంబ ఉత్సవాలను జయప్రదం చేయండి

### కన్వీనర్ రాజశేఖర్ బాబు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ఎన్.పి.కుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (గుటిబైలు) గ్రామంలో అనా దిగా తిమ్మమ్మ మాంబ ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నల్లచెరువు టిడిపి కన్వీనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ఈశా ఫౌండేషన్ వారి సౌజ న్యంతో ఈ నెల 14,15,16 తేదీల్లో జరిగే ఉత్సవాలలో కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగింది. మండలం లోని ప్రతి ఒక్కరు తమ కుటుంబ సమేతంగా పాల్గొని శివానుగ్రహం పొందాలని కన్వీనర్ రాజశేఖర్ బాబు తెలిపారు.

# చదువు ఒక్కటే సమాజాన్ని మార్చే ఆయుధం

## ఎస్ ఎఫ్ ఐ, యూ టి ఎఫ్

**కూడేరు మేజర్ న్యూస్:** ఎస్ ఎఫ్ ఐ, యూ టీ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష శనివారం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజ్ఞ వికాసం పరీక్ష పత్రాలను ఎస్ ఎఫ్ ఐ, యుటిఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి , యూటీఎఫ్ విడపనకల్ మండల కార్యదర్శి రఘు యుటిఎఫ్ వజ్రకరూరు మండల కార్యదర్శి ప్రసన్నకుమార్ ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. హరూన్ రషీద్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు పరీక్షలు అంటేనే భయాందోళనకు గురవుతూ, చదువును మధ్యలోనే నిలిపివేసే పరిస్థితులు కనిపిస్తున్నా యన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు కావలసింది నైపుణ్యత శిక్షణ లని అన్నారు. చదువు ఒకటే సమాజాన్ని మార్చగలదని, ఆ చదువుని ప్రతి విద్యార్థి ప్రేమించి ఆస్వాదించాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రజ్ఞవికాస పరీక్ష దోహదపడుతుందన్నారు. ప్రపంచీకరణ విధానాలకు లోబడకుండా భవిష్యత్తు లక్ష్య సాధనకై కృషి చేయాలన్నారు. విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యను అందించేటట్లుగా విద్యార్థుల యొక్క ఆలోచన మెరుగుపడాలని విద్యార్థులను కోరారు. పరీక్షల్లో ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏక దృష్టితో మంచి ఉతీర్ణత సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మారుతున్న విద్యారంగంతో విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు పాలక ప్రభుత్వాలు చేపడుతున్నాయని, అటు వంటి భ్రమలకు లోబడకుండా, శాస్త్రీయ విద్యతో మెలగాలని అన్నారు.



ఎస్ఎస్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. హరూన్ రషీద్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల, విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థుల నైపుణ్యతను పెంచి, భవిష్యత్తు ఉన్నత చదువులకు ప్రోత్సహించేటట్లుగా ప్రజ్ఞవికాసం పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర ఉద్యమ నాయకుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి వజ్రకరూరు మండల కార్యదర్శి ప్రసన్న కుమార్ విడపనకల్లు మండల కార్యదర్శి రఘు యుటిఎఫ్ నాయకులు, ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.హరూన్ రషీద్ ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ తిరుమలేష్ అభిషేక్, సిద్ధార్థ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత దేవాలయ కమిటీ దే - ఎస్సై నాగ మధు



**కనేకల్, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీకి ఎస్సై నాగమధు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వచ్చే అవకాశం ఉన్నందున దర్శన ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా భక్తులకు సులభంగా మరియు సురక్షితంగా దేవుని దర్శనం కల్పించే విధంగా క్యూ లైన్లు, తాగునీరు, లైటింగ్, శుభ్రత వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ఆలయ ప్రాంగణం చుట్టూ ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, అవసరమైన చోట వాలంటీర్లు మరియు సిబ్బందిని నియమించాలని ఆలయ ధర్మకర్తలు, పెద్దలకు సూచించారు. భక్తుల సహకారం కూడా ఎంతో ముఖ్యమని, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటు మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై నాగ మధు కోరారు.

# ప్రజా వేదికలు భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ జయంతి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**-పట్టణం లో ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో ఆయన జయంతి మహోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, సమాజాభివృద్ధికి ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు. విద్యా సామాజిక సమానత్వం ఐక్యత కోసం ఆయన చూపిన దారిని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బంజారా సమాజాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. జయంతి వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు సామాజిక ఐక్యతను ప్రతిబింబించాలని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మీదేవి, తెలుగుదేశం పార్టీ రూరల్ కన్వీనర్ గోళ్ల వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఏపీ తొలి దళిత సీఎం దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా హిందూపురం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నందు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పుష్ప నివాళు లు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరం దామోదరం సంజీవయ్య ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రిగా దామోదరం సంజీవయ్య విశేష సేవలు అందించారని, తెలుగు, ఇంగ్లీషు లో అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి, గొప్ప వక్త దామోదరం సంజీవయ్య అని కొనియాడారు. భావి తరాలు వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ చంద్రమ్మ, మేనేజర్ సుధాకర్, విజయభారతి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఏఈ రాజేందర్, జనార్ధన్, యఫ్ 1 రాజేష్ , శివం కుమారి నిజాముద్దీన్ ,రంగా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, డైరెక్టర్ దాసరి ఆంజనేయులుకు ఘన సన్మానం.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం మాల సోదరులు పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, డైరెక్టర్లు దాసరి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ ను అదేవిధంగా డైరెక్టర్ దాసరి ఆంజనేయులను రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ వారికీ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, దాసరి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, జనసేన పట్టణ అధ్యక్షులు యశ్వంత్ మరియు జనసేన, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం, సిపిఐ పోరాటంతో దిగివచ్చిన వేద ఎన్‌టెక్ యాజమాన్యం

## మృతుడి కుటుంబానికి రూ.8 లక్షల ఆర్థిక సాయం అంగీకారం

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** విధులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్ ఘటనపై వేద ఎన్‌టెక్ కంపెనీ ఎదుట సిపిఎం, సిపిఐ, సిఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొనసాగిన ఆందోళన ఫలించింది. రెండో రోజు నిరసనలు ఉధృతం కావడంతో యాజమాన్యం స్పందించి నాయకత్వంతో కలిసి పోలీస్ స్టేషన్‌లో సమస్య పరిష్కార చర్చలు జరిపింది. దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో ఫ్యాక్టరీకి సెలవు ప్రకటించినప్పటికీ ఓటీ ఉందని పిలవడంతో రమేష్ విధులకు వెళ్తున్న క్రమంలో పాపిరెడ్డిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. చర్చల అనంతరం మృతుడి కుటుంబానికి రూ.8 లక్షలు ఆర్థిక సాయం అందించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు వెల్లడించారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రాథమిక హక్కులు అమలు చేయాలని, లేబర్ శాఖ అధికారులు వెంటనే పరిశీలన జరిపి చట్టాలను కఠినంగా అమలు చేయాలని సంఘాలు కోరాయి. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, గోరంట్ల సిఐటియు నాయకులు కమల్ భాష, ఏఐటియుసి నాయకులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, గోవింద్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న మెడికల్ మాఫియా

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** దేశంలో ప్రజల ప్రాణాలతో మెడికల్ మాఫీ ఆడుకుంటున్నారని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. గుంతకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్ష న ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, రాష్ట్ర హమాలీ యూనియన్ నాయకులు మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దేశంలో ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రధానమైనటివి ఆరోగ్యము, విద్య ఈరోజు మార్కెట్లో ఆరోగ్యం నమ్మకం వ్యాపారాలు జరుగుతున్నాయి ఇలాంటి పరిస్థితుల్లో పేద మధ్య తరగతి వాళ్లు ఆరోగ్యం కొరకు హాస్పిటల్ పోతే లక్షలలో డాక్టర్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు మరింత ఎక్కువై ప్రాణాలు కోల్పోతున్నరని, ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువుగా మారకూడదని అన్నారు. జీవించే హక్కు, రాజ్యాంగబద్ధ హక్కును కాలరాయడానికి ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, పట్టణ కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, దాసరి శీను, దేవేంద్ర, ఏఐటియుసి అధ్యక్షులు సురేష్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకటనాయక్, తదితరులు పాల్గొన్నారు.



# సినీ హీరో మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన

### జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి...



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** మన శంకర వరప్రసాద్ చిత్రం ఘనవిజయం సాధించిన సందర్భంగా హైదరాబాద్ లో పద్మ విభూషణ్ కొణిదల మెగాస్టార్ చిరంజీవి ని హిందూపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి ( చక్రి) మర్యదపూర్వకంగా కలిసి చిరంజీవి కి ఆ మహాశివుని ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి..

### ఆర్డిటికీ న్యాయం జరగాలి

### తిమ్మప్ప కొండలో మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రత్యేక పూజలు

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** పేదల పెన్నిధి ఆర్డిటి సంస్థను కాపాడుకునేందుకు మరో ఉద్యమానికైనా సిద్ధమని అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై కా పా సమన్వయకర్త తలారి రంగయ్య స్పష్టం చేశారు. శనివారం ఆయన వై కా పా నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలినడకన బొమ్మగానిపల్లి తిమ్మప్ప కొండను అధిరోహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, ఆర్ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ అనుమతులు లభించేలా



చూడాలని, కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆర్డిటి సంస్థపై రాజకీయ కక్షసాధింపులు సరికాదన్నారు. ఆ సంస్థను పరిరక్షించుకోవడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సీనియర్ పాత్రికేయులుకు కోదండరాములు లకు ఘన సన్మానం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో నిజాలను నిక్కచ్చిగా ప్రజలకు తెలియజేసే ఆదర్శప్రాయుడు, తనదైన శైలిలో పాత్రికేయ వృత్తిలో అగ్రగన్యుడు సీనియర్ పాత్రికేయుడు కోదండ రాములు ఆదర్శ నీయమంఅని



ప్రజాసంఘాల నాయకులు ఆయన సేవలను ప్రశంసించారు.. సినీయరు జర్నలిస్ట్ కోదండకు ఘన సన్మానం. మండల కేంద్రమైన కుందుర్పి గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర, సూర్య, అక్షరం, స్టార్ ప్రభ, మనం , విజయనేత్ర.దిన పత్రికలలో పాతికేళ్లు పై చిలుకగా అంకితభావంతో పనిచేసిన సినీయర్ జర్నలిస్ట్.బి.కోదండరాములుకు శనివారం కళ్యాణ దుర్గం పట్టణంలో ప్రజాసంఘం ఎపి రాష్ట్ర నాయకులు కుల్లాయప్ప ఆధ్వర్యంలో శ్రీ అక్కమ్మ దేవాలయం ప్రక్కన ఓ గృహం లో పూలమాలవేసి దుశ్యాలవ కప్పి ఘనంగా సత్కరించారు. విధినిర్వహణలో నిబద్ధత నీజాయితీగా పనిచేయడాన్ని ఆ సినీయరు జర్నలిస్ట్ సేవలును గుర్తించి సన్మానం చేశామని తెలిపారు. నా సేవలును గుర్తించి ఘనంగా సన్మానించినందుకు జర్నలిస్ట్ కోదండ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య విగ్రహావిష్కరణ

**మడకశిర, మేజర్ న్యూస్:** భారతదేశ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 జన్మదిన సందర్భంగా స్థానిక పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం సర్కిల్ వద్ద శనివారం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మాల సోదరులు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాల డైరెక్టర్ ఆంజనేయులు, కమలమ్మ, మాజీ ఎంపీ హర్షకుమార్, మాజీ మంత్రి నరసే గౌడ్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ , బసవ నాగి దేవరాయ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన దివంగత నేత దామోదరం సంజీవయ్య పాలనలో అనేకమైన సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు., కర్నూలు జిల్లాలో పెద్దపాడు గ్రామంలో జన్మించి అఖిలభారత కాంగ్రెస్ రెండుసార్లు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించాడన్నారు. తను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అవినీతి నిరోధక శాఖను ప్రవేశపెట్టి, కాపు సామాజిక వర్గం కోసం కాపు సమాజానికి రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడు దామోదరం సంజీవయ్య అని తెలిపారు.. అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను కొనసాగిస్తూ బలహీనవర్గాల కోసం కృషి చేసిన మహనీయులు దామోదరం సంజీవయ్య అని వారు పేర్కొన్నారు. అలాంటి మహనీయుల జీవిత చరిత్రను రాబోవు తరానికి తెలిసే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేసి వారు అవలంబించినటువంటి మార్గదర్శకాలను రాబోవు తరాలకు తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంటరానితనం వివక్షత ఆణిచివేత వంటి సమయంలో మంచి విద్యావంతులుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర మంత్రివర్గంలోనూ మరియు దేశ మంత్రివర్గంలోనూ పనిచేసి పేద ప్రజల కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో మాల కుటుంబ సభ్యులు, మరియు మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, పట్టణ కన్వీనర్ నాగరాజు, బిజెపి నాయకులు బసవరాజు, మాల కులస్తులు, మహిళలు, బిజెపి జనసేన టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# బడ్జెట్‌లో యువతకు కుచ్చుటోపీ

### బడ్జెట్ లో నిరుద్యోగ భృతి నిధులు కేటాయింపు ఎక్కడ ?

### వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు చంద్రబాబు మరోసారి కుచ్చుటోపీ పెట్టారని వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు."యువతకు 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తాం.. లేకపోతే నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం అంటూ సూపర్ సిక్స్ హామీల్లో ఇచ్చారు. 20 నెలలైనా ఒక్క నిరుద్యోగికి ఒక్క పైసా ఇవ్వలేదు. బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. సూపర్ సిక్స్‌లో తొలి హామీ నిరుద్యోగ భృతి. మొదటి హామీ అమలు చేయకుండానే సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశాం అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగించడం యువతను వంచించడమే. 20 నెలల కాలానికి గాను ప్రతి నిరుద్యోగికి కూటమి ప్రభుత్వం రూ.60 వేలు బాకీ పడింది. కేవలం 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో సచివాలయ వ్యవస్థ తెచ్చి ఒకే నోటిఫికేషన్‌తో ఏకంగా 1.35 లక్షల శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏటా జాబ్ క్యాలెండర్ ఊసే బడ్జెట్‌లో లేదు. ఎన్నికల ముందు వాలంటీర్లను కొనసాగిస్తామని.. రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పారు. కానీ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు చేయకుండా యువతను నమ్మించి నట్టేట ముంచారు.. చంద్రబాబును నమ్మిన 2.50 లక్షల మంది వాలంటీర్లు, వారి కుటుంబాలు దారుణంగా మోసపోయారు. ఇది యువతను వంచించిన బడ్జెట్" అని సాకే చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని

### సిపిఐ డిమాండ్..

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ మాఫియా పేట్రేగి పోతున్నదని 50 పైసల ట్యాబ్లెట్ ఐదు,పది రూపాయలకు అమ్ముతున్నారని ప్రజలను దోచుకుంటున్నారని, మెడికల్ షాపులకు ఫార్మాసిస్టులు లేకపోయినా ఫేక్ సర్టిఫికెట్స్ తో మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారని అలాంటి వాటిని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సూచిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం అందరికీ ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, లేపాక్షి మండల కార్యదర్శి గౌతమ్, ఏఐవైఎఫ్ రాజా, సిపిఐ నాయకులు సురేష్, జియ,జిలాన్ , నూర్ మొహమ్మద్, నౌషద్, రవూఫ్, జయప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఐక్య పోరాటాల ద్వారా ఆర్డిటిని కాపాడుకుందాం

**- ఎఫ్ సి ఆర్ ఎస్ రెన్యువల్ కు కేంద్రంపై కూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలి**

**- సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకు డిమాండ్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి నుండి .. దేశ రాజధాని ఢిల్లీ వరకు ఐక్య పోరాటాలు నిర్వహించి ఆర్డిటి సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ పార్టీల, ప్రజా, కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు.ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించాలని, ఆర్డిటిని కాపాడుకుందాం సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నగరంలో ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, సిపిఎం సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, ఎస్సీ ఎస్టీ సంఘాలు, విద్యార్థి ,యువజన, కార్మిక మహిళ సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోనూ మరియు ముఖ్యంగా అనంతపురం జిల్లాలోనూ ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అఖిలపక్ష పార్టీల నాయకులు అందరూ ముక్తకంఠంతో ఒకే నినాదంతో ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుసార్లు వినిపించిన, ఇప్పటివరకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు సంబంధించిన అకౌంట్ రెన్యువల్ చేయలేదని పేర్కొన్నారు. దానివల్ల విదేశాల నుంచి వచ్చే నిధులు ఆర్డిటి సంస్థకు రావడంలేదని తెలిపారు. ఆర్డిటి సంస్థకు కున్న సొంత స్థలాలను అమ్ముకుంటూ ఆసుపత్రులు కూడా మూతి వేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే ఆర్డిటి సంస్థలో పనిచేస్తున్న కార్మికులను తొలగించారని తెలిపారు.. ఆర్డిటి సంస్థ వల్ల ఈ జిల్లాలో ఎంతోమంది పేద ప్రజలు ఇల్లు నిర్మాణం చేశారన్నారు వాటితో పాటు పేద మధ్యతరగతి విద్యార్థులలో ఉన్నటువంటి ఆటలను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లినటువంటి ఘనత ఆర్డిటి సంస్థ ఉందన్నారు. ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం వల్ల విదేశాల నుంచి వచ్చేటువంటి నిధులు రావడం లేదన్నారు. ఆర్టీసీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మాజీ ముఖ్యమంత్రిలను కలసి వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మానించిందన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యూవల్ చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ,తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్ ,మతవల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షులు షకీల్ షఫీ ,ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ కిష్ట, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ వేమన, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, వి కే మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వికె రంగారెడ్డి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు షేక్ న్నా, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత బాబురావు జన్మదిన వేడుకలు..

**జనసేన నగర కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు...**
**పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు..**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగృహం వద్ద భారీ కేక్ కట్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, యువ నాయకులు చైతన్య కృష్ణ కేక్ కటింగ్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతపురం ఒకటొ డివిజన్ ప్రసాద్, వరుణ్ గౌడ్, నాలుగో డివిజన్ సాయి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సర్వజన ఆస్పత్రి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన నగర కార్యదర్శి లాల్ స్వామి రాయల్, వల్లంశెట్టి రమణ ఆధ్వర్యంలో గజమాల ముత్యాల హారంతో ఘనంగా సన్మానించారు. సింగనమల నియోజకవర్గం ఇన్చార్జ్ సాకే మురళి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వీరమహిళలు జనసేన నాయకులు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. జై జనసేన.. జై జై పవన్ కళ్యాణ్.. టి సి.వరుణ్.. బాబురావు నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో విస్తృత సేవ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని నగర కమిటీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, చోటు, కమటం వెంకటనారాయణ, దరాజ్ భాష, నగర కార్యదర్శులు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్, రాజేష్ ఖన్నా, మంగళ కృష్ణ, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, శరణ్య, శైలజ, మంజుల, శ్యామల, సుందరి, జయలక్ష్మి, నాయకులు హిద్దూ, రమణ, పూల విజయ్, ఉదయ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఎస్టీకి ప్రభుత్వ లబ్ధి అందించాలి

**- నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవు**
**- జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్టీలకు అందించాల్సిన ప్రభుత్వ లబ్ధి తప్పక అందించాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పక ఉంటాయని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో గిరిజన నాయకులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్పతో కలిసి జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఎస్టీ కమీషన్ కి కొన్ని ఫిర్యాదులు వచ్చాయని, వాటిని ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఓవర్ లోడ్, ట్రాన్స్ఫార్మర్ లకు సంబంధించి వివరాలు గురించి అడిగారు. ఎస్టీ, ఎస్సి కాలనీలలో విద్యుత్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో నాణ్యతగా కల్పించాలన్నారు. జాతీయ కమిషన్ వచ్చినప్పుడు అధికారులు అందరూ తప్పక రావాలన్నారు. ఆర్.అండ్.బి పై సమీక్ష నిర్వహిస్తూ తండాలలో రోడ్లు లేని చోట ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో సుమారు 2 వేల మంది ప్రజలు ఉన్నారనీ,



ఇప్పటివరకు సరైన రోడ్డు సదుపాయం లేకపోవడం బాధాకరం అని, వెంటనే రోడ్డు వేయాలని పీఆర్ డిఈని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రహదారులు ఏర్పాటు కోసం అవసరమైన నిధులు మంజూరు చేస్తోందని, వెంటనే రోడ్డు పూర్తి చేయాలన్నారు. గ్రామంలో బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, 6 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని గూడేలు, తండాలపై సమీక్ష చేసి రోడ్ల అభివృద్ధికి సంబంధించి నెలరోజుల్లో మొత్తం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామం చెరువు వద్దనున్న రోడ్ నీటి అలలతో కోసుకుపోతోంది, సమస్యకు పరిష్కారం చూపించాలన్నారు. సేవాలాల్ జయంతికి 50 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారని, మరిన్ని నిధులు విడుదల చేయాలన్నారు. మదిగుబ్బ గ్రామంలో ఫ్లోరైడ్ వాటర్ ఉందని, తండాకు పైప్ లైన్ ఏర్పాటు చేయలేదని, ఎన్ని గ్రామాల్లో నీరు ఇవ్వాల్సి ఉంది, ఎన్నిచోట్ల పైప్ లైన్, బోర్లు ఏర్పాటు చేయాలి, తదితర వివరాలకు సంబంధించిన వివరాలు తెలపాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి సమస్యలు ఏవైనా ఉన్నాయా, ఎలాంటి సీజనల్ వ్యాధులు వస్తున్నాయి, మెడికల్ క్యాంపులు ఎన్ని ఏర్పాటు చేశారు, వివరాలు ఆరా తీశారు. అట్రాసిటీ బాధిత కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, దాని ద్వారా వారి కుటుంబాలు మెరుగుపడతాయన్నారు. జాతీయ ఎస్టీ కమీషన్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ అధికారుల పని ఎంతో గొప్పదని, నిబద్ధతతో పని చేయాలని, ప్రజలకు సేవ చేయాలన్నారు. అధికారులు కూడా పది మందికి సాయం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కుసుమ్ కింద జిల్లాలో అమలు మొదలైందని, భూములను కేటాయించామని, అవసరమైన సహకారం అందించి అమలు చేస్తామన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం గురించి వివరించారు. జల్ జీవన్ మిషన్ ను కేంద్ర, రాష్ట్ర నిధులతో చేపడుతున్నామన్నారు. ఎస్టీలకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన లబ్ధి పూర్తి స్థాయిలో అందించేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సంబంధించి తీసుకున్న చర్యలు వివరించారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ గుత్తి మండలంలోని సేవాగడ్ లో సేవాలాల్ మహరాజ్ పుట్టిన స్థలమని, పేరుగాంచిన సేవాగడ్ ను అభివృద్ధి చేయాలని, టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలన్నారు. పరిశ్రమల శాఖకి సంబంధించి ఎస్సి, ఎస్టీలకు ఇన్సెంటివ్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. నగర పాలక సంస్థలో రోస్టర్ ప్రకారం ఎస్టీలకు షాపులు కేటాయించాలని, గిరిజన తండాలకు రోడ్లు ఏర్పాటు చేయాలని, సెల్ టవర్లు, బోర్ వెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్టీలకు బ్యాంకు రుణాలు అందించాలన్నారు. ఎస్సి, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలన్నారు. అనంతరం జాతీయ ఎస్టీ కమీషన్ వద్దకు వచ్చిన పలు ఫిర్యాదులను విచారించి తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, సిపిఓ అశోక్ కుమార్, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, హౌసింగ్ పిడి శైలజ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డిఈఓ ప్రసాద్ బాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## పీపీపీ విధానం రద్దు చేయాలి: సీపీఐ డిమాండ్

**మెడికల్ డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానాన్ని తక్షణమే రద్దు చేసి, రాష్ట్రంలో మెడికల్ డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. ల్యాబ్ సంస్థలు, కొంతమంది వైద్యుల కుమ్మక్కుపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. శనివారం కళ్యాణదుర్గంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, సెట్టూరు మండల కార్యదర్శులు నాగరాజు నాయక్, ఆంజనేయులు, తిమ్మరాయుడు తదితరులు మాట్లాడారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు శాపంగా మారిన పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. రాష్ట్రంలో నాసిరకం, నకిలీ ఔషధాలను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మెడికల్ డ్రగ్స్ మాఫియాను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్ కంట్రోల్ వ్యవస్థను బలోపేతం చేసి, నకిలీ మందుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల దందాలను అరికట్టాలని, ల్యాబ్ సంస్థల్లో కొంతమంది వైద్యులు కుమ్మక్కై అధిక రుసుములు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ మాఫియా ప్రజా ఆరోగ్య వ్యవస్థను దెబ్బతీస్తోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్నారు. వైద్యం ప్రతి పౌరుడి హక్కు అని, పీపీపీ విధానం ద్వారా ఆరోగ్య రంగాన్ని మాఫియా చేతుల్లోకి అప్పగించవద్దని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, ధనుంజయ, శ్రీనివాసులు, వెంకటేశులు, రామకృష్ణ, సీనప్ప, రామదాసు, ఈరన్న, బిసలప్ప, నాగభూషణ, రామంజి, ఎల్లప్ప, మహిళా సమైక్య నాయకులు కవిత, రాయక్క, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలూరు సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు శింగనమల మండల కేంద్రంలో ఆయన అభిమానులు వైసిపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.శింగనమలలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలి రాగా కేక్ కట్ చేసి ఆలూరు సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిద్దె కుళ్ళాయప్ప,బండమీదపల్లి వీరాంజనేయులు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్వీ నారాయణ,వైసిపి నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి,సర్పంచ్ వెంకట్రాముడు,నవీన్ ,చాగంటి గురుమూర్తి రెడ్డి,శౌరిరెడ్డి,శివపురం తిరుపతయ్య,రమణారెడ్డి, వెంకట రమణ,లగిశెట్టి రాజు,నాగవర్దన్ రెడ్డి,నవీన్ ,శ్రీకాంత్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,అప్పేచర్ల అబ్దుల్లా,మనోజ్ రాయల్ ,బెస్త ప్రసాద్ ,సాయి పవన్ ,జగన్ మోహన్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,రాధాకృష్ణారెడ్డి,బాలకృష్ణ,కురుబ భాస్కర్ మరియు వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత

**-బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో.. ఎన్నికల హామీల లో ఇచ్చిన సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లికి వందనం, మహిళా సంక్షేమం, విద్యార్థుల స్కాలర్ షిప్స్, రాజధాని అమరావతి, ఉన్నత విద్య, మధ్యాహ్న భోజనం, స్కిల్ డెవలప్మెంట్, అన్నదాత సుఖీభవ పథకాలకు అధిక నిధులు కేటాయించి... అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడేలా బడ్జెట్ కేటాయించిందని ఆయన అన్నారు.

# సీమ ప్రయోజనాలకు మేలైన బడ్జెట్..

## ఎమ్మెల్యే కాలవ హర్షం. సీఎం, ఆర్థిక మంత్రులకు కృతజ్ఞతలు

**అనంతపురం మేజర్ న్యూస్:** వెనకబడ్డ రాయలసీమ, మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లాకు ప్రస్తుత బడ్జెట్ ద్వారా మెరుగైన ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సీమ సాగు నీటి ప్రాజెక్టులు మరింత వేగాన్ని అందుకుంటాయని అభిప్రాయపడ్డారు. అనంత జీవనాడి తుంగభద్ర ఎగువ కాలువ పటిష్ట పరచడంతో పాటు హంద్రీనీవాను ముందుకు తీసుకెళ్లడం వల్ల సక్రమ సాగునీటి సరఫరా వీలవుతుందన్నారు. సాగు జలాలు పెరగడం ద్వారా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని మరింత వేగవంతం చేసేందుకు దోహదపడుతుందన్నారు. పూర్వోదయ పథకం ద్వారా రాబోయే ఐదారేళ్లలో పండ్ల తోట్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం రూ.30వేల కోట్లు కేటాయించనుందన్నారు. ఈ నిధుల్లో ఎక్కువ శాతం ఉపయోగించుకోవడం ద్వారా పండ్ల తోటల విస్తరణ త్వరితగతిన చేపట్టవచ్చన్నారు. తద్వారా పండ్ల ఎగుమతులు పెరిగి అంతర్జాతీయ స్థాయిలో మన రైతులకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ముఖ్యంగా సీమ జీవనాడిగా పిలుస్తున్న హంద్రీనీవాకు ఈ బడ్జెట్లో రూ.3158 కోట్లు కేటాయించడం అభినందించదగ్గ విషయమన్నారు. అనంతపురం జిల్లాలో ప్రధానంగా వెనుకబడ్డ రాయదుర్గం, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించేందుకు చేపట్టిన జీడిపల్లి -భైరవానితిప్ప, జీడిపల్లి -పేరూరు ప్రాజెక్టు పనులు వేగాన్ని అందుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా చేరుకోవడానికి అవకాశం లభిస్తోందన్నారు. గత ఏడాది స్టేజ్ వన్ విస్తరణ పనులకు రూ.3000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా 150 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 40 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. ఇది కరువు సీమకు పెద్ద ఊరట నిచ్చిందన్నారు. సీమలో వర్షాలు సమృద్ధిగా కురువకపోయినా, నేటికీ అనేక సాగునీటి ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. వాటి కింద వేలాది ఎకరాల సాగుతో పాటు పండ్ల తోటల విస్తరణకు దోహదపడుతున్నాయన్నారు. ఈ ఏడాది కూడా బడ్జెట్లో రూ.3158కోట్లు కేటాయించడంతో మిగిలిన పనులు వేగాన్ని అందుకొని మరింత ఎక్కువ నీటిని తీసుకురావడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణ కింద బడ్జెట్లో రూ.50 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. గత ఏడాది రూ.30 కోట్లు ఖర్చుపెట్టి బలహీనంగా ఉన్న కాలువ లైనింగ్, రోడ్డు వంతెనలను కొత్తగా నిర్మించడం జరిగిందన్నారు. దాంతో చాలా వరకు కాలువ కోతకు గురి కాకుండా సకాలంలో ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీటిని అందించగలిగామన్నారు. మిగిలిపోయిన మరికొన్ని ప్రాంతాల్లో కాలువ పటిష్టతకు ప్రస్తుత బడ్జెట్ నిధులు ఉపయోగపడతాయన్నారు. సీమ ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెట్ కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్సీ ,ఎస్టీలకు తీవ్ర అన్యాయం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆల్ ఇండియా ఎస్సీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ శనివారంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 3.32 లక్షల కోట్ల రూపాయలు ప్రవేశపెట్టగా, ఇందులోసాంఘిక సంక్షేమానికి సంబంధించి షెడ్యూల్ కులాల సబ్ ప్లాన్ కు కేవలం రూ. 20644 కోట్లు కేటాయింపులు జరిపి, ఎస్టీల సబ్ ప్లాన్ కు కేవలం రూ. 9190 కోట్ల రూపాయలు జరిపి ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేయడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ 2013 చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 56 వేల కోట్ల రూపాయలు, ఎస్టీల సంపూర్ణ అభివృద్ధికి మొత్తం రూ. 20 వేల కట్లు బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరిపేలా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ శాసనసభ సభ్యులు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వం పునరాలోచించి ఎస్సీ ,ఎస్టీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## గ్రామస్థాయి నుండి బిజెపిని బలోపేతం చేద్దాం : శ్రీనివాసరెడ్డి



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని కోరుతూ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి గ్రామీణ,పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. వాటిలో విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తుల వారికి శిక్షణ,చేయూతనిచ్చి వారి అభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ముద్ర లోన్ పథకం ద్వారా వ్యాపారాన్ని బట్టి బ్యాంకు లోన్ ,ఏవరైనా వ్యాపారం బట్టి బ్యాంకులో ముద్ర లోన్ తీసుకోవచ్చని తెలియజేశారు.జల్జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేశారు.కిసాన్ సామాన్ నిధి పథకం కింద ప్రతి రైతుకు 6వేల ఆర్థిక సహాయం చేయాలనేదే ముఖ్య ఉద్దేశం అన్నారు.ఆలా ఎన్నో పథకాలు ప్రజలకు అందిస్తున్నారని వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్, చంద్ర రామ్మోహన్, మధుసూదన్ రెడ్డి, రామిరెడ్డి నరసింహారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప.

**మడకశిర,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి ప్రతి నాయకులు, ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో శనివారం ఒకటి, రెండు,మూడు,నాలుగు, ఎనిమిది వార్డులకు చెందిన నాయకులు కార్యకర్తలు వార్డ్ కమిటీ నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ, వార్డ్ కమిటీల యొక్క ప్రాధాన్యతను వివరించారు. కమిటీ నియామకాలను త్వరిత గతినా పూర్తి చేయాలనీ ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి నిలకంఠపురం తిప్పేస్వామి, పట్టణ అబ్జార్వర్ రవిశేఖర్ రెడ్డి, జడ్పీటీసీ భూతరాజు, అశ్వత్ నారాయణ, పట్టణ కన్వీనర్ సతీష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ మధు, సీనియర్ నాయకులు రాజేష్, కౌన్సిలర్ అన్వర్ ఖాన్, ఓంకార్, పట్టణ మహిళా కార్యదర్శి అంజలి, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు ఎస్ బాబు, యతీష్, పట్టణ మూడో వార్డ్ కార్యదర్శి మధు, పట్టణ కార్యదర్శి జబీఉల్లా, వసీం బేగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమ అభివృద్ధికి దోహదం చేసే ప్రజారంజక బడ్జెట్



**కూడేరు మేజర్ న్యూస్:**-రాయలసీమ స్థితిగతులను మార్చేలా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుందని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బోయ గోపాల్ పేర్కొన్నారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశారని ఆయన తెలిపారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్కు రూ.30 వేల కోట్లు కేటాయించడం అనంతపురం జిల్లాకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించడం ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. జలవనరులు, గృహనిర్మాణం, జల్ జీవన్ పథకాలకు నిధులు పెంచడం ప్రజలకు ఉపయుక్తమని పేర్కొన్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ ప్రజారంజకంగా, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు మేలు చేసేలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి : ఏ పి టి ఎఫ్ డిమాండ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నెహ్రూ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని, 2 .30 శాతం తగ్గకుండా ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయ పెన్షనర్స్, కు రావలసిన బకాయలను వెంటనే విడుదల చేయాలని, 2003 డిఎస్ సి ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ ఇవ్వాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను ను పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ మెంబర్ గురురాజ, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, సుభద్ర, సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శులు బీసీ ఓబన్న, రంగనాయకులు, రవి, సుజాత, స్టేట్ కౌన్సిలర్లు మదన్ మోహన్, వెంకటేశు లు, పుల్లయ్య, ఓబులేసు, లక్ష్మీప్రసాద్, శివారెడ్డి, శ్రీనివాసులు, అనిల్ కుమార్, జిల్లా అడిట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, గోపాల్ నాయక్ కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన..

### ఎస్టిల సమస్యలపై వినతి పత్రం.. తక్షణ చర్యలకు హామీ

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అనంతపురం నగరంలోని ఆదర్శనగర్లో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనం అనంతరం ఆయనను ఏ ఐ బి ఎస్ ఎస్, రాష్ట్ర అధ్యక్షులు చక్రి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్, ట్రెజరర్ నారాయణ నాయక్, సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్.టి సమాజం ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను జాతీయ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యా రంగంలో గిరిజన విద్యార్థులకు సరైన వసతి సదుపాయాల కొరత, ఉన్నత విద్యలో రిజర్వేషన్ల అమలు లోపాలు, ఉపాధి అవకాశాల లోపం, భూ హక్కుల పరిరక్షణ, గిరిజన సంక్షేమ పథకాల అమలులో ఆలస్యం వంటి అంశాలను ప్రతినిధులు వివరంగా వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్య సేవల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై కూడా చర్చించారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన



చర్యలు తీసుకుంటామని జాటోత్ హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారు. ఏ ఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్రి నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల పరిరక్షణలో జాతీయ కమిషన్ చురుకైన పాత్ర పోషించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ స్థానిక సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు అవసరమని పేర్కొన్నారు.

## ఇంటింటికి గ్యాస్ సిలిండర్ పంపిణీలో
# అదనపు వసూళ్లు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ఇంటింటికి గ్యాస్ సిలిండర్ పంపిణీలో భాగంగా సిలిండర్ కు రూ.20లు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. రూ.980కు డెలివరీ ఇవ్వవలసి ఉండగా అదనంగా 20రూపాయలు వసూలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. వినియోగదారులకు ఇంటింటికీ గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే సమయంలో సిలిండర్ తూకం వేసి ఇవ్వాల్సి ఉండగా ఎలాంటి తూకం వేయకుండా కేజీల కొద్దీ తక్కువగా ఉంటుందని వినియోగదారుల ఆరోపిస్తున్నారు. 20 రోజుల కిందట బొమ్మనహాల్ మండలంలో గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే వాహనం తూనిక కొలత అధికారులు దాడులు నిర్వహించి, సిలిండర్ తూకం చేసే త్రాసు లేకపోవడంతో వారికి జరిమానా విధిస్తూ, కేసు నమోదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అదనపు వసూళ్లు, సిలిండర్ లో గ్యాస్ తక్కువ ఉండడంతో వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కక్షలకు కార్పణ్యాలకు దూరంగా ఉండండి



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం కొలగనహల్లి గ్రామంలో ఈ నెల 1వ తేదీ కావలి, రమేష్ అక్రమ సంబంధంతో దారుణ హత్యకు గురయ్యారు. దీంతో గ్రామంలో కక్షలు కార్పనాలకు దూరంగా ఉండాలని రాయదుర్గం సీఐ వెంకటరమణ శుక్రవారం రాత్రి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గొడవలకు దూరంగా ఉండి, నేరం చేసిన వారిని ఆశ్రయించడం సహకరించడం చేస్తే ఇబ్బందులకు గురవుతారు అన్నారు. ఎవరైనా సరే తప్పు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఐదు మందిని అరెస్ట్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ ఎస్ఐ నబి రసూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చొరవతో
## ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం లో నీటి కొరత ఎక్కువ ఉండడం వల్ల మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తక్షణమే స్పందించి ప్రజలకు నీటి సమస్య లేకుండా బోర్ వేపించి అలాగే దానికి సంబంధించిన మోటర్ పైపులు పంపులను ఈరోజు మండల లోని ఇటికేపల్లి ఎంఎస్ తాండ గ్రామాలలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల్ కన్వీనర్ లక్ష్మీ నరసప్ప వేణుగోపాల్ రెడ్డి నరసప్ప హనుమంత రాయప్ప దేవరాజు కేంచప్ప వెంకటేశ్వర్లు హేమ నాయక్ జై రామ్ నాయక్ భీమ్లా నాయక్ భోజనాయక్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ కేడర్‌కు
# తలారి రంగయ్య అభినందనలు
### డిజిటలైజేషన్‌లో స్టేట్ థర్డ్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ గ్రామ కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియలో కళ్యాణదుర్గం నియోజకవర్గం తన మార్కును చాటుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబరిచి, మూడవ స్థానాన్ని కైవసం చేసుకోవడంపై మాజీ ఎంపీ తలారి రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కార్యకర్తల క్రమశిక్షణకు, నాయకుల సమన్వయానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమించిన డిజిటల్ మేనేజర్లను, మండల కన్వీనర్లను, పార్టీ ముఖ్య నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఆదర్శనీయుడు..
# దామోదరం సంజీవయ్య
### జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దళిత ముఖ్యమంత్రి జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులని జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు లేపాక్షి, గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు సోమశేఖర్ తెలిపారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డు జోగప్ప కట్ట వీధి అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య 105వ జయంతి వేడుకలను జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు లేపాక్షి, గౌరవ అధ్యక్షులు తమన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. 1920లో కుల వివక్ష ఎక్కువగా ఉండేదని, ఆయన ఆ కాలంలో ఎన్నో కష్టాలు



ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఒక పేద కుటుంబం నుంచి వచ్చిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని, ఆయన ఎన్నో కష్టాలు, అవమానాలు పడ్డారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. దామోదరం సంజీవయ్య అడుగుజాడల్లో మనమందరం నడవాలని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మోహన్ సత్యనారాయణ, అజిత్, సురేష్, నల్లారెడ్డి, బీరువాల రాము, శివ, హనుమేష్, సాయి గిరి, మనీ, మల్లికార్జున, బాలాజీ, గోవిందు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కౌలు రైతు కమిటీ ఎన్నిక



**కనేకల్, మేజర్ న్యూస్ :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కనేకల్ గ్రామంలోని చెరువు కట్ట దగ్గర ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నూతన కమిటీని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నీళ్లపాల రామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడుగా హెచ్ మిద్దె లక్ష్మన్న, ఉపాధ్యక్షులుగా ఎం లింగన్న, ప్రధాన కార్యదర్శిగా ఉప్పర రాంబాబు, సహాయ కార్యదర్శిగా మిద్దె తిప్పేస్వామి, కోశాధికారిగా రాజా, కమిటీ సభ్యులుగా మారెప్ప, ఎర్రిస్వామి, రవీంద్రబాబు, శంకరమ్మ, ఆనంద్, భీమన్న, రామిరెడ్డి, మల్లన్న, శ్రీనివాసులు, తాజ్ ఖాసీం, నారాయణప్ప, రుద్రప్ప, కొరుగుండ్ల లక్ష్మక్క ని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మిద్దె లక్ష్మన్న మాట్లాడుతూ కనేకల్ మండలంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కౌలు రైతులు గుర్తింపు కార్డుల సమస్యలు పరిష్కారం కోసం అదే విధంగా కనేకల్ చెరువు ఊటనీరుతో ఇబ్బంది పడుతున్న రైతాంగ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఎన్నికైన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె మల్లికార్జున, సిపిఐ పార్టీ కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీరా, మండల కార్యదర్శి శర్మాస్ వలి, రైతు సంఘం అధ్యక్షులు ఎస్ హెచ్ షఫీ, మహిళా సమైక్య నాయకురాలు లలిత, సిపిఐ నాయకులు, కార్యకర్తలు దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.



## మిశ్రమ ఆహార పంటలతోనే అధిక దిగుబడులు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఎఫ్ ఎకాలజీ పి జి ఎస్ అసోసియేట్ నరేంద్ర హాజరు కావడం జరిగింది. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వ్యవసాయం ఎక్కువగా ఏక పంటలు సాగు చేస్తున్నారు. దీనివలన పురుగుల తెగుళ్ల ఉధృతి అధికమవ్వటమే గాక పంట నష్టం కూడా ఎక్కువగా ఉంటుంది కావున మిశ్రమ పంటలు వేసుకోవాలని చెప్పారు. ఏకదళ బీజ పంటలు మరియు ద్విదల బిజీ పంటలు వేసుకోవడం వలన పంటల్లో వైవిధ్యం ఏర్పడి పోషకాలు సమగ్రంగా అందుతాయి పురుగుల తెగుళ్ళ ఉధృతి కూడా అదుపులో ఉంటుంది. ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి ద్రవ జీవామృతం పంటలకు ఎలా వాడాలి అని వివరించటం జరిగింది. ప్రస్తుతం రసాయన వ్యవసాయ విధానం వలన నేల మరియు మానవుల ఆరోగ్యం సంక్షోభంలో పడింది నేల సారవంతం కోల్పోయి పంటలు పండడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయం చేయాలి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మనదేశంలో హరిత విప్లవం తర్వాత వ్యవసాయంలో హైబ్రిడ్ రకాల విత్తనాలు వాడకం ఎక్కువ అయ్యింది. అలాగే పురుగు మందులు తెగులు మందులు కలుపు మందులు విచక్షణారహితంగా వాడుతున్నారు. వీటిని అన్నిటిని తగ్గించి వ్యవసాయం ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించడం ద్వారా నేల సారవంతం అవుతుంది. ఈ కార్యక్రమంలో నరేంద్ర, పిజిఎస్ అసోసియేట్, మల్లన్న, ఎస్ టి ఓ మరియు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు జయమ్మ, చిన్న మల్లక్క, శ్రీదేవి హాజరు కావడం జరిగింది.







# శ్రీ విద్యానికేతన్ స్కూల్ 25 సంవత్సరాల వేడుకలు

**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ వద్ద ఉన్న శ్రీ విద్యానికేతన్ స్కూల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా స్కూల్ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలతో ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు చేశారు. సంప్రదాయం మరియు నేటి తరానికి అనుగుణంగా రూపొందించిన డ్యాన్స్ కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన కరస్పాండెంట్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు శ్రీ విద్యానికేతన్ స్కూల్ పునాది రాయిగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతోనే స్కూల్ 25 సంవత్సరాలు విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే కుమారుడు కాలవరాత్ పాల్గొన్నారు. వేడుకలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రూట్ కవర్లతో మామిడికి మహర్దశ

### నాణ్యమైన దిగుబడితో పాటు భారీ లాభాలు!



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించవచ్చని ధర్మవరం ఉద్యాన శాఖాధికారి అమరేశ్వరి తెలిపారు. చిగిచెర్ల ఉద్యానవన క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పిస్తూ, పండ్లకు కవర్లు తొడగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు.

**ఫ్రూట్ కవర్ల వల్ల కలిగే ప్రధాన లాభాలు:**

- చీడపీడల నుండి రక్షణ: పండు ఈగ, తామర పురుగుల బారి నుండి పండ్లను సురక్షితంగా కాపాడుకోవచ్చు.
- పెట్టుబడి తగ్గుదల: పురుగుల నివారణకు రసాయన మందులు పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు, దీనివల్ల రైతులకు ఖర్చు తగ్గుతుంది.
- నాణ్యమైన రంగు, రుచి: అధిక వేడి, దుమ్ము, ధూళి తగలకుండా ఉండటం వల్ల పండు ఆకర్షణీయమైన రంగుతో, నాణ్యంగా ఉంటుంది.
- అధిక ధర: ఎగుమతి నాణ్యత లభించడం వల్ల సాధారణ మామిడి కంటే వీటికి మార్కెట్‌లో రెట్టింపు ధర లభిస్తుంది.

**ఎప్పుడు, ఎలా వాడాలి?**

- మామిడి కాయలు నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడే ఈ ఫ్రూట్ కవర్లను తొడగాలని అధికారులు సూచిస్తున్నారు.
- కేవలం మామిడికే కాకుండా చీనీ, దానిమ్మ పంటల్లో క్రాప్ కవర్లు, అరటిలో బంచ్ కవర్లు వేసుకున్న రైతులకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది.

**భారీ సబ్సిడీ మరియు వివరాలు:**

- ప్రభుత్వం హెక్టారుకు రూ. 15 వేల చొప్పున సబ్సిడీ అందిస్తోంది.
- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.
- మరింత సమాచారం కోసం: మీ ప్రాంతంలోని రైతు సేవా కేంద్రం అధికారులను కలవండి లేదా 7382386882 నంబర్‌కు సంప్రదించవచ్చు. **రైతులకు సూచన:** ఈ విధానం వల్ల కేవలం దిగుబడి పెరగడమే కాకుండా, విదేశీ మార్కెట్లకు పండ్లను ఎగుమతి చేసే అవకాశం కూడా మెరుగుపడుతుంది.

## అంకెల గారడీతో చంద్రబాబు వెన్నుపోటు

### నిరుద్యోగ భృతి ఊసే లేని దుస్థితి

### వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్ అంకెల గారెడిలా.. ఉంది తప్పు... ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026--2027 బడ్జెట్ అంకెల గారడీగా మారిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేశామని మంత్రి పయ్యావుల చెప్పడం మరోసారి ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారని, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా



కేటాయించలేదన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, లేని పక్షంలో ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని సూపర్ సిక్స్‌లో పెట్టి బడ్జెట్‌లో మాత్రం పైసా విదల్చలేదన్నారు. కీలకమైన హామీలు అమలు చేయకుండా సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామనడం చంద్రబాబు వెన్నుపోటుకు మరో నిదర్శనమన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని 2024లో అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది ఎగ్గొట్టారన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో రూ.6300 కోట్లు మాత్రమే కేటాయించి ఈ సారి రూ.6600 కోట్లు కేటాయించారన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో 53.58 లక్షల మంది రైతులు ఉండగా సుమారు రూ.10,700 కోట్లు అవసరం అయితే బడ్జెట్‌లో కోత పెట్టారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందని, 12వ పీఆర్సీ గురించి బడ్జెట్ ప్రసంగంలో కనీస ప్రస్తావన లేదని తెలిపారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లలో పింఛన్లు అందిస్తామని మేనిఫెస్టోలో చెప్పారని, గడిచిన రెండు బడ్జెట్‌లలోనూ నిధుల కేటాయింపులు చేయలేదని విమర్శించారు. బడ్జెట్ లో రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు.

## తాడిపత్రి అభివృద్ధి చెందాలి..!

- రాజకీయం వద్దు..నా లక్ష్యం అభివృద్ధి....
- దేవుడు నాకు ఇచ్చిన వరం తాడిపత్రి...
- ఈ ఊరు మమ్మల్ని పెంచి, పోషించింది..



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** దేవుడి మీద ప్రమాణం తాడిపత్రి అభివృద్ధి చెందాలని ప్రతిక్షణం ఆలోచిస్తున్నానని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని హనుమాన్ సర్కిల్ వద్ద మున్సిపల్ ఆడిటోరియం ప్రక్కన ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు ల తో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసీ మాట్లాడుతూ.. తాడిపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరం పాటుపడుదామని అన్నారు.రాజకీయాలు ఎవరికి అవసరం లేదని అన్నారు. వక్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణకై కమిటీ సభ్యులు కృషి చేయాలని తెలిపారు.వక్ బోర్డ్ నుండి ముస్లిం మహిళలకు సహాయ సహకారాలు అందిస్తామని వారి అభివృద్ధికి తోడ్పడుదామని హామీ ఇచ్చారు. మహిళల స్వతంత్రంగా అభివృద్ధి చెందాలన్నదే నా లక్ష్యం అన్నారు. అనంతరం వక్ బోర్డ్ చైర్మన్ మాట్లాడుతూ.. వక్ బోర్డు ఆస్తుల పరిరక్షణకై మా కమిటీ సభ్యులు ప్రతినిత్యం కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఏవైనా లోటుపాట్లు ఉంటే నిక్షిప్తపాదికంగా చర్చించాలని తెలిపారు.వక్ బోర్డు ఆదాయం రెట్టింపు చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డు అయూబ్ బాషా, టిడిపి కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగరాగిణి,టిడిపి నాయకులు మున్నా, వక్ బోర్డు కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, ముస్లిం సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## 22న జరిగే బీసీ సింహ గర్జన సభ జయప్రదం చేయాలి..

**అనంతపురం మేజర్ న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న విజయవాడలోనే నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా పూలే ప్రాంగణంలో జరిగే బీసీ సింహగర్జన జయప్రదం చేయాలని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం ఆరఅండ్‌బి గెస్ట్‌హౌస్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు రాజధానిలో వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని, బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని, స్థానిక సంస్థల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగస్తులకు ఉద్యోగాలలో రిజర్వేషన్ శాతం పెంచాలని, బీసీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసివై పార్టీ నాయకులు లింగారెడ్డి, ప్రభాకర్, హరినాథ్, ఓబులేష్, వాల్మీకి ఆదర్శ్, రాము నాయక్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు జన్మదిన వేడుకలు..

### జి జి హెచ్ వద్ద ప్రసాద్.. సాయి కృష్ణ యాదవ్.. వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక సర్వజన ఆస్పత్రి వద్ద అనంతపురం ఒకటవ డివిజన్ నాయకులు సుంకు ప్రసాద్, వరుణ్ గౌడ్, నాలుగవ డివిజన్ సాయి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ ఆదేశాలు, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనలతో తమ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

### నియోజకవర్గ ప్రజలపై శివుని ఆశీస్సులు ఉండాలి... ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణ్ దుర్గం మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలపై శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఎమ్మెల్యే సురేంద్రబాబు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేందర్ బాబు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు శివరాత్రి పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రతి కుటుంబంలో శివుని ఆశీస్సులు ఉండి, నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతాలతో ఉండాలని ఆ పరమాత్ముని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజలందరికీ మహా శివరాత్రి శు భాకాంక్షలను ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు.